సూర్య
www.suryaa.com

విలేకరులు కావలెను

ఖమ్మం జిల్లాలో
సత్తుపల్లి ఆర్సీ , సత్తుపల్లి రూరల్, వేంసూరు, తల్లాడ

ఆసక్తి కలవారు సంప్రదించాల్సిన అడ్రెస్ :
సత్యనారాయణ, ఖమ్మం సూర్య బ్యూరో, సెల్ : 91820 39525

సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




సోమవారం 2, సెప్టెంబర్ 2024 | 8 పేజీలు



# జల దిగ్బంధంలో ఖమ్మం జిల్లా

ఖమ్మంలో మున్నేరు బీభత్సం.



**ఖమ్మం, సూర్య ప్రతినిధి :** శుక్రవారం నుంచి జోరుగా కుంటపోతగా కురుస్తున్న వర్షాలకు ఖమ్మం నగరం తో సహా జిల్లావ్యాప్తంగా వాగులు వంకలు చెరువులు కుంటలు పొంగి పొర్లుతున్నాయి. వందలాది గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి. జనజీవనం స్తంభించింది .జిల్లా వ్యాప్తంగా దాదాపు 200 గ్రామాలకు పైగా వరద ముంపునకు గురైనట్లు ప్రాథమిక సమాచారం. వేలాది మంది వరదల్లో చిక్కుకొని సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. ఇదే క్రమంలో సుమారు వందమందికి పైగానే వివిధ చోట్ల వరదల్లో చిక్కుకొని రక్షించే వారి కోసం ఎదురుచూస్తున్నారు.

2వ పేజీలో...



పునరావాస కేంద్రాల్లో ఎలాంటి లోటు రావద్దు..

మణుగూరులో ముంపు ప్రాంతాల్లో పర్యటించిన జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్..

## ప్రజలు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి..

మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)-బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం దృష్ట్యా జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నాయని ఈ నేపథ్యంలో ప్రజలు,అధికార యంత్రాంగం నిరంతరం అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్ సూచించారు. భారీ వర్షాల నేపథ్యంలో మణుగూరులో వరద ముంపుకు గురైన ప్రాంతాలను ఆయన జిల్లా ఎస్పీ రోహిత్ రాజుతో కలిసి ఆదివారం ఉదయం పరిశీలించారు. అనేక లోతట్టు ప్రాంతాల్లో మోకాల్లోతు భారీ వరద నీటిలో నడిచి మరీ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఊహించిన దానికంటే భారీ వర్షపాతం నమోదయిందని దానివల్ల లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరద పోటెత్తిందని అన్నారు.

2లో

## అకాల వర్షాలకు ఇద్దరి మృతి

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)-** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాల వల్ల అశ్వాపురం మండల పరిధిలో వెంకటాపురం గ్రామానికి సమీప రైలు గేటు వద్ద నివాసముంటున్న చెందిన కల్లూరి నీలమయ్య, తాటి తాటి ఆదెమ్మ మృతి చెందారు. వివరాల్లోకి వెళితే అదే గ్రామంలో దుక్కియడ్లను మేపుకుంటూ ఉన్నటువంటి దొడ్డిలో నిద్ర వస్తున్న టైంలో ఉధృతంగా వర్షాభావం రావడంతో లోతు వాగు పొంగి ప్రవహించడంతో నీటి ప్రవాహానికి 8 ఎడ్లుతో పాటు తాను కూడా కొట్టుకొని పోయాడు.



2లో

## ఉద్యోగుల ఐక్య కార్యచరణ సమితి ఆధ్వర్యంలో ర్యాలీ

**కొత్తగూడెం,సూర్య(మేజర్న్యూస్)-** సిపిఎస్ ను రద్దుచేసి ఓపిఎస్ను వెంటనే అమలు చేయాలని కోరుతూ ఆదివారం పెన్షన్ విద్రోహ దినాన్ని పురస్కరించుకుని టిజి ఈజెఏసి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులు భారీ ర్యాలీ నిర్వహించారు. పట్టణంలోని పాత బస్ డిపో నుండి బస్టాండ్ సెంటర్లో గల అమర వీరుల స్తూపం వరకూ భారీ పాదయాత్ర ను చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ అమరనేని రామారావు, సెక్రటరీ జనరల్ సంగం వెంకట పుల్లయ్య నేతృత్వంలో ర్యాలీ కొనసాగింది. స్థానిక పోస్ట్ ఆఫీస్ సెంటర్లో జోరు వర్షంలో మానవ హారం ఏర్పరచి ఉద్యోగుల ఆవేదనను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్ళే ప్రయత్నం చేశారు.




2వ పేజీలో...

వర్షాన్ని సైతం ఖాతరు చేయకుండా ర్యాలీలో పాల్గొన్న ఉద్యోగులు

సిపిఎస్ను రద్దుచేసి ఓపిఎస్ను వెంటనే అమలు చేయాలి

# జల దిగ్బంధంలో ఖమ్మం జిల్లా





మొదటి పేజీ తరువాయి

జిల్లాలో లకారం సాగర్ ,పాలేరు ,వైరా ప్రాజెక్టులలో భారీగా వరద నీరు చేరడంతో నిండుకుండలా మారాయి. గతంలో ఎన్నడు కనివిని ఎరగని విధంగా ఖమ్మం నగరంలో వరద బీభత్సం సృష్టించింది. ఒక్కసారిగా నీటిలో మునిగి ఇళ్లను చూసి ప్రజలు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఖమ్మం నగరాన్ని మున్నేరు వరద చుట్టుముట్టడంతో చాలా కాలనీలు వరదతో చిక్కుకుపోయాయి .మున్నేరు పరివాహక ప్రాంతాలతో పాటు ఖమ్మం నగరంలో మోతీ నగర్ బొక్కలగడ్డ వెంకటేశ్వర నగర్, సారధి నగర్ , ఎఫ్ సిఐ గోడౌన్స్ ఏరియా, చైతన్య నగర్, వెలుగుమట్ల పార్కు ప్రాంతం, కవిరాజ్ నగర్, ఇల్లందు క్రాస్ రోడ్ ,సిఎంఆర్ ఏలూరు ఐటీ హబ్,నాగార్జున ఫంక్షన్ హాల్, ప్రకాష్ నగర్, శ్రీనివాస్ నగర్, జలగం నగర్, ఆర్టీసీ కాలనీ, కర్ణగిరి, తాడ్వాయిగూడెం పార్క్ రాజీవ్ గృహ కల్పన ఎన్జీవోస్ కాలనీ, సాయి నగర్ కాలనీ ,దానవాయిగూడెం తదితర ప్రాంతాలన్నీ వరదముంపులో చిక్కుకుపోయాయి .రెండు మూడు అంతస్తులు చోట ఒక అంతస్తు మేర వరద నీరు చేరడంతో ప్రజలంతా ఇళ్లపైకి ఎక్కి సహాయం కోసం ఆర్త నాదాలు చేస్తున్నారు.ఈ క్రమంలో ఇంట్లో ని వస్తువులు, కార్లు బైకులు, వంట సామాగ్రి వరద నీటిలో కొట్టుకుపోయాయి ఖమ్మం కర్ణగిరి చర్చి వద్ద ఎన్జీవోస్ కాలనీ రాజీవ్ స్వగృహ కల్పనాలోకి పెద్ద ఎత్తున వరద నీరు చేరడంతో ప్రజలంతా పిల్లలపైకి ఎక్కి సహాయం కోసం పరికాపురి కాస్తున్నారు. గత ఏడాది కూడా కర్ణ గిరి ఎన్జీవో కాలనీ రాజీవ్ స్వగృహ కల్పనా ప్రాంతాలు వరదలో చిక్కుకున్నాయి.మళ్ళీ ఇప్పుడు కూడా అదే ఎక్కువ పరిస్థితి ఏర్పడటంతో ప్రజలు తీవ్ర ఆందోళనకు గురైనారు ప్రకాష్ నగర్ బ్రిడ్జి నుంచి మున్నేరు ప్రవహించడంతో భయానంద వాతావరణం ఏర్పడింది. మున్నేరు ఉగ్రరూపం దాల్చటంతోఖమ్మం నగరానికి కోల్కోలేని దెబ్బ తగిలింది .ప్రధానంగా పైనుంచి వచ్చిన వరద వళ్ళనే ఖమ్మం వద్ద మున్నేరు 25 అడుగులకు మించి ప్రవహిస్తుంది. దీంతో నగరంలోని వరద ప్రవహించి ఫలితంగా వరదకు జోరు వాడనతోడు కావడంతో కాలనీ నీటి కాలనీలో నీటి లో మునిగి పోయాయి. ధంశలాపురం, అగ్రహారం కాలనీలోకి కూడా వరద నీరు ప్రవేశించింది .ఇల్లులు కాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు తరలిపోయారు. గతంలో కూడా ఇదే విధంగా జరిగింది. మళ్లీ ఇప్పుడు అదే పరిస్థితి కొనసాగడంతో ఖమ్మంలో ఆస్తి నష్టం భారీగానే జరిగుతుందని చెబుతున్నారు. ముందస్తు చర్యలేమితీసుకోకపోవడం వల్ల భారీ మూల్యం చెల్లించుకోవాల్సి వచ్చింది. దాదాపుగా నగరంలోని అన్ని ప్రాంతాల్లోకి వరద నీరు ప్రవేశించింది. ముఖ్యంగా మున్నేరు వరివాహ ప్రాతాలన్నీ వరద ముంపునకు గురయ్యాయి. మున్నేరుకు ఆనుకుని ఉన్న శివారు ప్రాంతాలన్నింటిలో వరదనీరు ప్రవేశించి, జనజీవితాన్ని అల్లకల్లోలం చేసింది.ఊహించినరీతిలో వరద రావడం, ఇళ్లు మునగడం, వస్తు సామాగ్రి కొట్టుకుపోవడంతో పాటు ఆస్తి నష్టం కూడా చోటు చేసుకోవడంతో నగర వాసులు ఒక్కసారిగా భయాందోళనకు గుఉలిక్కిపడ్డారు. ఎన్నడూ లేని విధంగా వచ్చిన వరద చూసి,నగర వాసులు ఆశ్చర్యపోయారు. నగరం నడిబొడ్డున ఉన్నఇల్లందు క్రాస్రోడ్డు, కవిరాజీనగర్, మమత ఆస్పత్రి రోడ్, జీవీ మాల్ /గాణ ధీనాలోని డాబాల బజార్ ఏరియాల్లోకి భారీగా వరదనీరు రావడం యాందోళనకు గురి చేసింది. ఇంటి వరదను గతంలో తామెన్నడూ చూడలేదని నగర వాసులు ఆవేధన వ్యక్తం చేయడం జరిగిందిచెండు రోజులుగా ఏకథాటిన కుండపోతగా వర్షం కురవడంతోపాటు ఎగువున బయ్యారం చెరువు అలుగుపోయడంతోపాటు నగరంలోని మున్నేరు ఆక్రమణలకు గురికావడం వదశి మున్నేరుడు భారీ వరదలు వచ్చి, నగర ప్రజల్ని ముంచెత్తాయంటున్నారు. దీనికి తోడు నెలల తరబడి మురుగు కాల్వలు శుభ్రం చేయకపోవడంతో అవి మూసుకుపోయాయి, కాల్వలు, వాటాలు, నగరంలోని ఆకారం ధ్వంసలాపురం చెరువులకు చెందిన వందలాది ఎకరాల భూములు అక్రమణలకు గురైన నేపథ్యంలోనే నగరాన్ని వరదలునింగా ముంచాయనే వాదన కూడా వినిపిస్తోంది. కేవలం ఈ రెండేళ్లలోనే నగరంలో పలు కాల్వలు గోర్రూరు వాల్ మురుగు కాల్వ ఆక్రమణకు జరిగాయి. నగరం నడిబొడ్డున ఉన్న 300 ఎకరాలకు పైగా ఉన్న ఆకారం చెరువులో దాదాపు 200 ఎకరాల దాకా కబ్జా చేసి, పెద్ద పెద్ద భవనాలు, ఆపార్ట్మెంట్లు నిర్మించారు. వాటిఫలితంగానే నీరు ఎటుపోలేక రోడ్డుమీదపడి, ఇళ్లను ముంచెత్తాయని అంటున్నారు. 1,6,10 డివిజన్లలో పెద ఎత్తున వరద పోటెత్తింది. వెలుగుమట్ల పార్క్ ఏరియా, పైరా రోడ్డు, శ్రీశ్రీ సర్కిల్ ఏరియాలో రోడ్లు చెరువులను తలపింపజేశాయి. పుట్టకోట చెరువునుఅక్రమించడంతో కూడా నీరు పోయే దారిలేక రోడ్లపైనే ప్రవహించింది. మొత్తంమీద వరదలు ఈసారి నగర ప్రజల జీవనాన్ని దిగ్బంధించాయి. ఒక గుణపాఠం కూడా నేర్పాయి. అక్రమణల వల్ల ఎటువంటి పరిస్థితి దాపురిస్తదో కళ్లకు కట్టి చూపించాయి. ఇప్పటికైనా ఆక్రమణలు, కబ్జాలపై చర్యలు తీసుకోకపోతే భవిష్యత్లో భారీ మూల్యం చెల్లించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందంటున్నారు. ఖమ్మం జిల్లాలో వరద ముంపులో గ్రామాలు ఖమ్మం జిల్లా వ్యాప్తంగా వరదలతో జనం తల్లడిల్లిపోయారు. చెరువులు అలుగుపోసి, ఊమీద పడడంతో ఇళ్లన్నీ నీటి మునిగాయి. ఇళ్లలో ఉండలేని దుస్థితి ఏర్పడింది. ఇళ్లు ఖాళీ చేసి, సురక్షిత ప్రాంతాలకు తరలిపోవాల్సి వచ్చింది. దాదావుగా ఇదే వరిస్థితి చాలా మండలాల్లో వెలకొన్నది చెరువులు నిండదు. గండ్లు పడడంతో వరద గ్రామాలను ముంచెత్తింది. గతంలో ఎన్నడూ లేని విధంగా మధిర పట్టణాన్ని వరద చుట్టుముట్టింది. కృష్ణా పరివాహ ప్రాంతా అనుకుని ఉన్న మధిర మున్సిపాల్టీ పరిస్థితి మరీ అధ్వాన్నంగా మారింది. వలు కాలనీలు నీటి మునిగాయి. ఎర్రుపాలెంలోని కట్టలేరు, మున్నేరు వరద, భారీ వర్షాలు వైదశి మధిర పట్టణాన్ని దిగ్బలమనాయి. కేసీఆర్ కాలనీ, ముస్లిం కాలనీ,వాలయం వీధి, తదితర ప్రాంతాలు వరద ముంపులోచిక్కడున్నాయి. బాధిత ప్రజల్ని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. మధిర మండలం. వెందుకూరులో పద్మావతి అనే మహిళ వడడ నీటిలో కొట్టుకుపోయి మృతి చెందింది. ఖమ్మం భూరల్ మండలం తీర్థాల వద్ద ఆడంలో ఒక బాలుడు సహా అయిదుగురు గల్లంతయ్యారు. వాటిని తీరాలకు చెందిన కుడ వీరబాణ బన్నీ గోపీలుగా గుర్తించారు. సహాయ చర్యలు వేగవంతం చేయాలని వరదల్లో చిక్కుకున్న బాధితులను రక్షించాలని ప్రజల కోరుతున్నారు.

# ప్రజలు, అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి..







మొదటి పేజీ తరువాయి

శనివారం రాత్రి నుంచి కురుస్తున్న వర్షానికి మణుగూరు పట్టణంలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయని, ముంపు ప్రాంత ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు చర్యలు చేపట్టారని చెప్పారు. గర్భిణీ స్త్రీలకు ఇబ్బందులు కలగకుండా వారిని ముందే సురక్షిత ప్రాంతాలకు తరలించామని, అదే విధంగా 130 మంది చిన్నారులను ఆశ్రమ పాఠశాలలోని పునరావాస కేంద్రంలో ఉంచామని చెప్పారు. వీరందరికీ ఆహారంతో పాటు ఇతర తినుబండారాలను అందిస్తున్నామని తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని అవసరమైతే తప్ప ముంపు ప్రాంతాల్లో ఉండే వారు బయటకు రావద్దని సూచించారు. చెరువులు, వాగులు పొంగుతున్నాయని వ్యక్తులు ఎవరు కూడా సాహసించి రహదారులపై ప్రవహించే వరద ప్రవాహాన్ని దాటే ప్రయత్నం చేయొద్దు అన్నారు. వరదలు తగ్గిన తర్వాత అంటువ్యాధులు ప్రభులే అవకాశం ఉన్నందున గ్రామ పంచాయతీ, మున్సిపాలిటీ సిబ్బంది పారిశుద్ధ కార్యక్రమాలను వెంటనే చేపట్టాలని సూచించారు. కాచి వడపోసిన నీటిని మాత్రమే ప్రజలు తాగాలని, నిల్వ ఉన్న ఆహార పదార్థాలను తినకుండా వేడి పదార్థాలను మాత్రమే స్వీకరించాలని చెప్పారు. సింగరేణి, డిఆర్డిఏ,మున్సిపల్, రెవిన్యూ,ఇర్రిగేషన్ అధికారులతో మాట్లాడి మణుగూరులో వరద సమస్యకు గల కారణాలను నివారించేందుకు చర్యలు తీసుకుంటామని ప్రజలకు హామీ ఇచ్చారు. కలెక్టర్ వెంట మణుగూరు డిఎస్పి, తహసిల్దార్ ,స్థానిక అధికారులు ఉన్నారు.

# ఉద్యోగుల ఐక్య కార్యచరణ సమితి ఆధ్వర్యంలో ర్యాలీ

మొదటి పేజీ తరువాయి



ఈ కార్యక్రమంలో జేఏసీ భాగస్వామ్య పక్షాలైన అనేక ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక సంఘాలు పాల్గొని మాట్లాడుతూ సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి ఓపిఎస్ ను పునరుద్ధరిస్తామని అధికార పక్ష నాయకులు, ఎన్డీఏ ప్రభుత్వం అధికా వస్తే తమ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పిన ఇప్పటి ఎన్డీఏ ప్రభుత్వం వెంటనే మా ఈ సమస్యను తీవ్రమైనదిగా పరిగణించి పరిష్కరించాలని డిమాండ్ చేసారు. రాష్ట్ర, దేశ వ్యాప్తంగా అన్ని ఉద్యోగ సంఘాలు ఉద్యమాలు చేస్తున్నప్పటికి ప్రభుత్వాలు ఉద్యోగుల ఆకాంక్షలకు వ్యతిరేకంగా యునైటెడ్ పెన్షన్స్ విధానాన్ని తీసుకు రావడం యావత్ ఉద్యోగ లోకాన్ని తీవ్ర అసంతృప్తికి గురి చేసిందన్నారు. 2003లో అటల్ బిహారీవాజపేయి ప్రధానిగా ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం లో పాత పెన్షన్ విధానాన్ని తీసివేసి సీపీయస్ అనే పెన్షన్ విధానాన్ని తీసుకు రావడం జరిగిందన్నారు. పదవీ విరమణ చేసిన తరువాత ఉద్యోగులకు ఎంత సొమ్ము వస్తుందనే విషయాన్ని కూడా ఉద్యోగులకు తెలియ నివ్వక పోవడం ఉద్యోగులపై చేస్తున్న దుర్మార్గమన్నారు. మరణించిన లేదా పదవీ విరమణ చేసిన ఉద్యోగులకు నేటి రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చే పథకాలైన వృద్ధాప్య, వితంతు , వికలాంగ పెన్షన్లు, అన్నీ సక్రమంగా ఉండి ఉద్యోగం చేయని నిరుద్యోగులకు ఇచ్చే నిరుద్యోగ భృతి కంటే కూడ తక్కువగా ఉండటం శోచనీయమన్నారు.ఒక ప్రభుత్వ ఉద్యోగి 30 నుండి 35 సంవత్సరాలు తన సేవలను ప్రభుత్వం చేసే చట్టాలను, ప్రవేశ పెట్టే పథకాలను గ్రామ స్థాయి వరకూ తీసుకువెళ్ళి మారుమూల ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా తాను సేవా చేస్తున్నందుకుగానూ ప్రభుత్వం వారికి నెల నెలా జీతం చెల్లిస్తుంది. సగటున ఒక ఉద్యోగి ఒక సంవత్సర కాలం పాటు పనిచేయగా వచ్చిన జీతంలో ఇన్కం రూపేణా తిరిగి ప్రభుత్వానికి చెల్లిస్తాడు.ఇది ప్రభుత్వానికి చెల్లించే ప్రత్యక్ష పన్ను కాగా వారి కుటుంబ పోషణ కోసం కొన్ని పప్పు దినుసులు ధాన్యం వస్త్రల కొనుగోలుపై పరోక్షంగా జిఎస్టి పేరుతో వసూలు చేసే పన్ను దాదాపు రెండున్నర నెలల జీతంతో సమానమన్నారు. రాజస్థాన్, హిమాచల్ ప్రదేశ్, హర్యానా, పంజాబ్ వంటి వివిధ రాష్ట్రాల్లో ఉన్న ప్రభుత్వాలు ఉద్యోగులకు ఇచ్చిన హామీ ప్రారం పాత పెన్షన్ విధాన అమలుకు విధి విధానాలు రూపొందించి ఆయా రాష్ట్రాల శాసన సభల్లో చట్టం చేసి ఒపీయస్ విధానాన్ని తీసుకు రావడం గర్వించ దగ్గ విషయమన్నారు.అలాగే ఇటీవల తెలంగాణ రాష్ట్రంలో జరిగిన సాధారణ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు సీపీయస్ ను రద్దు చేసి పాత పెన్షన్ విదానాన్ని పురుద్ధరిస్తామని వారు ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు హామి నివ్వడం జరిగిందన్నారు. కాగా ఆంక్షలు లేని, ప్రజాకాంక్షలను గౌరవించే, ప్రజా పాలనను అందిస్తున్న ఉద్యోగుల స్నేహ పూర్వక ప్రభుత్వమైన కాంగ్రెస్ ప్రభుత్వం ఆ దిశగా అడుగులు వేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జేఏసీ భాగస్వామ్య పక్షాలయిన ఉద్యోగ ఉపధ్యాయ, ఆచార్య, కార్మిక , తదితర సంఘాల నుండి కంచర్ల సాయి భార్గవ్ చైతన్య, టిఎస్యూటి ఎఫ్ రాష్ట్ర భాద్యులు రాజు, క్రిష్ణయ్య, పిఆర్టియూ జిల్లా అధ్యక్షులు డి.వెంకటేశ్వర్లు, రవి, సీపీయస్ సంగ బాధ్యులు, శ్రీనివాస్ రెడ్డి, చంద్ర శేఖర్, ట్రెస్సా బాధ్యులు పుల్లయ్య, జూనియర్ కాలేజ్ అధ్యాపకుల సంఘం అధ్యక్షులు జాస్తి రమేష్ బాబు, ఎఫ్టియూ మోహన్, టిజిఎల్ఏ 711 బాధ్యులు బీవీఆర్,టీటీఎఫ్ బాలకృష్ణ, ఎస్టియూ మంగీలాల్, కిరణ్, వంశి, ఉషారాణి, విజయ లక్ష్మి, ఉషా, వందలాది ఉద్యోగ కార్మికులు, పాల్గొన్నారు.

# అకాల వర్షాలకు ఇద్దరి మృతి

మొదటి పేజీ తరువాయి

అదే గ్రామంలో మేకల కాపరిగా ఉంటూ తన సొంత జీవాలను కాపాడుకుంటూ ఉన్న సమయంలో 200 మేకలతో పాటు ఆదెమ్మ కూడా నీటి ప్రవాహానికి కొట్టుకుపోయారు. ఈ విషయం తెలుసుకున్న అశ్వాపురం సిఐ సంఘటన స్థలానికి చేరుకొని వారికోసం గుమ్మరంగా గాలింప చర్యలు చేపట్టిన క్రమంలో ముందుగా నీలిమయ శవాన్ని గుర్తించారు. ఆదివారం మధ్యాహ్నం ఆదెమ్మ మృతదేహాన్ని గుర్తించారు. బంధువుల ఫిర్యాదు మేరకు అశ్వాపురం పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# దంచి కొట్టిన వాన








పొంగిన వాగులు.. నిలిచిన రాక పోకలు..

**టేకులపల్లి, సూర్య (మేజర్‌న్యూస్‌)-** టేకులపల్లి మండలంలో వర్షం దంచి కొట్టింది. బంగాళాఖాతంలో ఏర్పడిన తుఫానుతో గత మూడు రోజులుగా వర్షం కురుస్తుంది. శనివారం రాత్రి కొండకు చిల్లు పడిందా అన్న రీతిలో భారీ వర్షం కురిసింది. మండలంలో పలు వాగులు పొంగి ప్రవహించాయి. చెరువులు, కుంటలు అలుగులు పడి ప్రవహించాయి. వాగుల ప్రవాహంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. మండలంలోని పెట్రంచలక గ్రామానికి వెళ్లే రహదారిలో వాగు పొంది ప్రవహించి రాకపోకలు నిలిచిపోయాయి. వద్దుగూడెం- బర్లగూడెం గ్రామాల మధ్య తెల్లవాగు ప్రవాహానికి రహదారి ఛిద్రమైంది. అనిశెట్టిపల్లి నుంచి సంపత్ నగర్ వెళ్లే మార్గంలోని వజ్జోనిగూడెం వద్ద ఉన్న వాగు ప్రవాహానికి రహదారి మొత్తం కోతకు గురై ద్విచక్ర వాహనాలు కూడా వెళ్లే పరిస్థితి లేకుండా పోయింది. తుర్యుగూడెం సమీపంలో వాగు ప్రవాహంతో అక్కడ ప్రమాద సూచికను కార్యదర్శి ముందస్తుగా ఏర్పాటు చేశారు. రాళ్లవాగు, ఇనుపమోరీ వాగు, ముర్రేడు వాగు, పెద్దవాగు, పరికలవాగు మొదలైన వాగులన్నీ పొంగి ప్రవహించాయి. మండలంలో మొదటిసారిగా ఈ ఏడాది ఇంత పెద్ద వర్షం కురియడం విశేషం. ఒకవైపు ఎండుతున్న పంటలకు ప్రాణం పోషినా, మరోవైపు వరదలతో కొన్ని పంట పొలాలు కొట్టుకు పోయాయని రైతులు అంటున్నారు. మండలంలోని సింగరేణి కోయగూడెం ఉపరితల గనిలో భారీ వర్షానికి బొగ్గు, మట్టి తీసే పనులకు ఆటంకం ఏర్పడింది. ఛిద్రమైన రహదారులను అధికారులు పరిశీలించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## వరద దాటికి కొట్టుకపోయిన వాహనదారుడు

### రక్షించిన పోలీసు రిస్క్ టీం




**ఇల్లందుటౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు మండలంలోని వర్షాల మూలంగా ఇల్లందు చెరువు మత్తడి నిండిపోయి అలుగుపడింది. ఈ నేపథ్యంలో సత్యనారాయణపురం గ్రామానికి ఇల్లందు ప్రధాన రహదారికి మధ్యలో ఉన్న చెప్టా మీదుగా వరద నీరు ఉవ్వెత్తున పొంగి పోర్లడంతో సత్యనారాయణ గ్రామానికి ఇల్లందు పట్టణానికి రాకపోకలు స్తంభించిపోయాయి. ఈ క్రమంలో సత్యనారాయణపురం నుండి ఇల్లందు పట్టణానికి వాహనంపై వెళ్లేందుకు పాషా ప్రయత్నిస్తుండగా గ్రామస్తులు వద్దని వారించుతుండగా వినకుండా వాహనంతోపాటు చప్ట మీది నుండి ప్రయాణిస్తూ వరదదాటికి కొట్టుకొని పోయాడు. వరదలో కొట్టుకుని పోతూ మధ్యలో ఒక చెట్టును పట్టుకొని వేలాడుతున్న పాషాను పోలీసులు తాళ్లతో అతన్ని రక్షించి బయటికి తీసుకొచ్చి ప్రాణాలు కాపాడారు.ఇల్లందు డి.ఎస్.పి చంద్రభాను,సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ ఆధ్వర్యంలో పోలీస్ రిస్క్యూటీమ్ ఎంతో సాహసంతో వాహనదారుడు పాషా రక్షించి ప్రాణాలు కాపాడారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ యాదగిరి, వార్డు కౌన్సిలర్ వార రవి, రెండో వార్డు కౌన్సిలర్ కటకం పద్మావతి, తదితరులు ఉన్నారు.

## ఏజెన్సీ ఏరియాలకు బస్సు సౌకర్యం కల్పించాలి- చంద్ర అరుణ




**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-** ఇల్లందు మండలం సిపిఐ ఎంఎల్ మాస్ లైన్, ప్రగతిశీల మహిళా సంఘం పిఓడబ్ల్యూ ఆధ్వర్యంలో ఆదివారం ఇల్లందు మండలంలోని ధర్మారం తండా, ముత్తారపు కట్ట,మసివాగు, తండాల్లో పల్లె వెలుగు బస్సుని నడపాలని ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణ డిమాండ్ చేశారు. ఆయా గ్రామాలలోని ప్రజానీకంతో సంతకాలను సేకరణ చేశారు. ఈ సంతకాల సేకరణలో పిఓడబ్ల్యు రాష్ట్ర నాయకురాలు చంద్ర అరుణతో పాటు జిల్లా అధ్యక్షురాలు ఎదలపల్లి సావిత్రి పాల్గొని మాట్లాడుతూ ఇల్లందు బస్ డిపో నుండి బస్సులను ఏజెన్సీ ఏరియా రోమ్ పేడ్, మిట్టపల్లి, మీదుగా ముత్తారపు కట్ట, పాకాల కొత్తగూడెం నుండి నర్సంపేట వరంగల్ రూట్ వరకు బస్సు నడిపే అవకాశం ఉందని దీని ద్వారా బస్సుకు ఆదాయం వచ్చేటువంటి అవకాశం ఉన్నదన్నారు. ఈ ఏరియాలలో బస్సు నడపాలని ఆర్టీసీని, ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రతి మేజర్ గ్రామానికి బస్సులను నడిపి ఇల్లందు కేంద్రానికి వచ్చిపోయేందుకు సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరుతున్నారని వారు తెలిపారు.ఈ కార్యక్రమంలో కోమారారం మాజీ సర్పంచ్ కోరం ముతక రమ, లక్ష్మీ, సుజాత, వెంకటమ్మలు పాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా ఎడతెరపి లేని వర్షం






నీట మునిగిన పంట పొలాలు లోతట్టు ప్రాంతాలు

ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు అలుగులు పోస్తున్న చెరువులు

**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** మండల వ్యాప్తంగా భారీ వర్షం కురిసింది. శనివారం నుంచి ఆదివారం పొద్దంతా కురిసిన వానకు వాగులు, వంకలు ఉప్పొంగాయి. పంట పొలాలు నీటమునగగా, లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఇండ్లల్లోకి నీరు చేరి ప్రజలు ఇబ్బందిపడ్డారు. కల్వర్టులు, రహదారులపై నుంచి వరద పోటెత్తడంతో పలు ప్రాంతాలకు రాకపోకలు నిలిచిపోయాయి. చంద్రుగొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం, గిరిజన బాలికల వసతిగృహం, నీట మునిగి పూర్తిగా చెరువును తలపించాయి. ఎదుళ్ళవాగు ఉధృతంగా ప్రవహించి బ్రిడ్జిపై నుంచి నీళ్లు ప్రవహించడంతో సీతాయిగూడెం చంద్రుగొండ గ్రామాల మధ్య రాకపోకలను అధికారులు నిలిపివేశారు. అలాగే గానుగపాడు అన్నారం తండా వాగు, పోకలగూడెం బాల్య తండాల మధ్య ఉన్న వాగు ఉధృతంగా ప్రవహించి రోడ్డుపై నుంచి నీళ్లు వెళ్లడంతో అటువైపు ప్రయాణికులను, గ్రామస్తులు, వెళ్లకుండా అధికారులు, వాగుకు ఇరువైపుల భారీ క్రేన్లు ట్రాక్టర్ ట్రక్కులను అడ్డుగా ఏర్పాటు చేశారు. చంద్రగొండ గ్రామ శివారులో ఉన్న డబల్ బెడ్ రూమ్ నిర్వాసితులు ఎదుళ్ళ వాగు ఉధృతంగా ప్రవహించడంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అని బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నారు. అలాగే చంద్రుగొండ గ్రామపంచాయతీలో ఉన్న కొన్ని ఇండ్లు నీట మునిగాయి. భారీ వర్షాలతో వరి, పత్తి, మిర్చి, మొక్కజొన్న, పంటలు దెబ్బతిన్నాయి.

# సహాయక చర్యలు, పునరావాస ఏర్పాట్లలో అలసత్వం వద్దు

ముంపు ప్రాంతాల్లో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అప్రమత్తతతో పనిచేయాలి

అధికార యంత్రాంగం సకాలంలో స్పందించాలి

కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు

ముంపుపై సమక్షించి అధికారులకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్యే



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)-** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు, వరదలకు నిర్వాసితులుగా మారుతున్న ప్రజలకు సహాయక చర్యలు అందించడంలో, పునరావాస ఏర్పాట్లలో ప్రభుత్వ శాఖల అధికారులు, సిబ్బంది అలసత్వం వహించొద్దని, అప్రమత్తతతోనే జరిగే నష్టాన్ని నివారించవచ్చని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసేందుకు హైదరాబాద్ వెళ్లిన ఆయన అక్కడినుంచి జిల్లా ఉన్నతాధికారులతో ముంపు సమస్యపై పలు సూచనలు చేశారు. పోలీసు, రెవిన్యూ, విద్యుత్, మున్సిపల్, వైద్య, పంచాయతీరాజ్ శాఖల జిల్లా అధికారులతోపాటు నియోజకవర్గ పరిధిలోని మండలస్థాయి అధికారులతో మాట్లాడారు. ముంపు ప్రాంతాల్లో ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా అప్రమత్తతతో పనిచేయాలని, సకాలంలో స్పందించి తగిన చర్యలు చేపడితేనే జరిగే నష్టాన్ని నివారించవచ్చని సూచించారు. పోలిసు, విద్యుత్, వైద్య శాఖ, మున్సిపల్, పంచాయతి రాజ్ శాఖలు క్షేత్ర స్థాయిలో పర్యటించి పరిస్థితిని సమీక్షించాలని సూచించారు. వ్యాధులు ప్రబలకుండా వైద్యశాఖ చర్యలు తీసుకోవాలని, విద్యుత్ పునరుద్దరణకు ఆ శాఖా చర్యలు తీసుకోవాలన్నారు. నిర్వాసితులుగా మరిన్ని కుటుంబాలని పునరావాస కేంద్రాలకు తరలించి ఎలాంటి లోటుపాట్లు లేకుండా ఏర్పాటు చేయాలనీ, అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి పరిస్థితిని అదుపులుకు తీసుకోవడం ద్వారా ప్రజలకు భరోసా కల్పించాలని కోరారు.

## వెంగళరాయ ప్రాజెక్టును పరిశీలించిన ఇరిగేషన్ ఈఈ అర్జున్



**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** మండల పరిధిలోని సీతాయిగూడెం గ్రామ శివారులో ఉన్న వెంగళరాయ ప్రాజెక్టును ఆదివారం ఇరిగేషన్ శాఖ ఈఈ అర్జున్ పరిశీలించారు. ఇటీవల అలుగు గండిపడి నీరంతా వృధాగా పోవడంతో తాత్కాలికంగా ఇసుక బస్తాలు వేసి నీరు వృధాగా పోకుండా తగ్గించారు. రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఇసుక బస్తాలు సైతం కొట్టకపోవడంతో పాటు అలుగుకు మరింత ఇబ్బందికరంగా ఏర్పడింది. ఇదే విషయాన్ని గ్రామస్తులు ఇరిగేషన్ అధికారులకు తెలపడంతో ఈఈ అర్జున్ ప్రాజెక్టును సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాలు పూర్తిస్థాయిలో తగ్గగానే అలుగు నిర్మాణ పనులను చేపడతామన్నారు. ఇప్పటికే ప్రభుత్వం జీవో విడుదల చేసిందని త్వరలోనే టెండర్ల ప్రక్రియ ప్రారంభించి టెండర్లు పూర్తి అవగానే పనులను త్వరితగతిన వేగంతో పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ ఏఈ రైతులు పాల్గొన్నారు.

## ఆశ్రమ పాఠశాలలు వసతి గృహాలను సందర్శించిన ఐటీడీఏ పీవోలి





**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్) :** గత మూడు రోజులుగా భారీ నుండి అతి భారీ వానలు కురుస్తున్నందున ఆశ్రమ పాఠశాల, వసతి గృహాలలో చదువుతున్న గిరిజన విద్యార్థినీ విద్యార్థుల ను వాగులు, వంకల దగ్గరకు వెళ్లకుండ ఆరోగ్యం పట్ల ప్రధానోపాధ్యాయులు, హాస్టల్ వార్డెన్లు జాగ్రత్తలు తీసుకోవాలని విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత వారిపై చర్యలు ఉంటాయని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు.ఆదివారం భద్రాచలం లోని కూనవరం రోడ్డులో ఉన్న గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాల ప్రహరీ రెండు రోజుల నుంచి ఎడతెరిపి లేకుండ కురుస్తున్న వర్షాల కారణంగా ప్రహరి పడిపోయిన సమాచారం తెలుసుకున్న ఐటిడిఏ పిఓ రాహుల్, ఏఎస్పి అంకిత్ సంకారు తో కలిసి ఆశ్రమ పాఠశాలను సందర్శించి సంబంధిత హెచ్ఎం ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బంగాళాఖాతంలో వాయు గుండం ఏర్పడడంతో రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయని, సెప్టెంబర్ 4వ తేదీ వరకు ఎడతెరిపిలేని వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం తెలియజేసిందని, కనుక భారీ నుండి అతి భారీ వానలు ఎక్కువగా కురిసే అవకాశం ఉందని తెలిపారు. ఈ క్రమంలో విద్యార్థులను ఎవరిని ప్రహరీ గోడల వైపు, పాడైపోయిన పాఠశాల గదుల వైపు వెళ్లకుండ జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.అలాగే పాఠశాల పైన వర్షపు నీరు నిలిచి ఉంటే వెంటనే సిబ్బందితో తొలగించాలని, పాఠశాల పరిసరాలలో వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూడాలని అన్నారు. వంట చేస్తున్న పక్కనే గోడ కూలిపోవడంతో ఆ సమయంలో అక్కడ ఎవరూ లేకపోవడంతో ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగలేదని, వెంటనే వంటశాలను మార్చేసి వేరే దగ్గర ఏర్పాటు చేసుకోవాలని హెచ్ఎం కి సూచించారు. పాఠశాలలో కరెంటు వైర్లు, స్విచ్ బోర్డులు అన్ని కరెక్ట్ గా ఉన్నది, లేనిది చూసుకోవాలని, గోడలపై నీటి చెమ్మ (తడిగా) కనుక ఉంటే పిల్లలు అటువైపు వెళ్ళకుండ జాగ్రత్తలు తీసుకోవాలని, ఎప్పటికప్పుడు టాయిలెట్లు, బాత్రూంలు శుభ్రంగా ఉండే విధంగా ఏర్పాట్లు ఉండాలని, వర్షాలకు విషపూరితమైన క్రిమి, కీటకాలు, పాములు సంచరించే అవకాశం ఉన్నందున రాత్రిపూట పిల్లలు పిల్లల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు .. ఈ నేపథ్యంలో పిఎంహెచ్ వసతి గృహాన్ని పరిశీలించి పిల్లలకు అందుతున్న మెనూ వివరాలను పిల్లలను అడిగి తెలుసుకున్నారు. పిల్లలకు పుష్టికరమైన ఆహారాన్ని అందించుటలో ఎటువంటి ఇబ్బందులు గురిచేసిన వార్డెన్లపై వేటు తప్పదని సంబంధిత వార్డెన్ కు ఆదేశించారు. ఈ నేపథ్యంలోకూలిపోయిన ప్రహరీ గోడను సాయంత్రం వరకు తాత్కాలికంగా గోడ నిర్మించాలని, గోడకు సంబంధించిన కొలతలు తీసుకొని దాని ప్రతిపాదనలు సమర్పించాలని, త్వరలో శాశ్వతంగా గోడ నిర్మాణం జరగాలని డీఈ ఏఈ లకు ఆదేశించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని గిరిజన సంక్షేమ శాఖ పాఠశాలల్లో పనిచేస్తున్న హెచ్ఎంలు, వార్డెన్లు, ఉపాధ్యాయులు వర్షాకాలం సీజన్ అయిపోయే వరకు పిల్లల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకొని వారి చదువుకు ఆటంకం కలగ కుండా చూడవలసిన బాధ్యత మీ అందరి పైన ఉందని, పిల్లల ఆరోగ్యం పట్ల ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. పిల్లలు ఎవరు బయటికి వెళ్లకుండా పాఠశాల సిబ్బంది 24 గంటలు కనిపెడుతూ ఉండాలని, ఆశ్రమ పాఠశాలలో కానీ, వసతి గృహాలలో కానీ విద్యార్థిని విద్యార్థులకు ఎటువంటి ప్రమాదాలు జరిగిన సంబంధిత హెచ్ఎంలు వార్డెన్ ఉపాధ్యాయులు, సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం సుభద్ర, పి ఎం హెచ్ పాఠశాల వార్డెన్ అనిత, వెంకట్, డి ఈ హరీష్, ఏఈ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దు

### అత్యవసరమైతే డయల్ 100 నకు ఫోన్ చేయండి

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు




**కొత్తగూడెం క్రైమ్,సూర్య (మేజర్ న్యూస్)–** ఎడతెరిపి లేకుండా విస్తారంగా కురుస్తున్న వర్షాల వలన జిల్లాలోని నదులు, వాగులు, వంకలు,చెరువులు పొంగి ఉధృతంగా ప్రవహిస్తూ రోడ్లపైకి నీరు చేరే అవకాశం ఉన్నది. కావున కాలి నడకన, వాహనాలతో ప్రజలు రోడ్లు దాటేటప్పుడు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. సెల్ఫీల కోసం ఉధృతంగా ప్రవహిస్తున్న ప్రదేశాలకు వెళ్లి ప్రమాదాలకు గురి కావద్దని తెలిపారు. జిల్లా పోలీసు యంత్రాంగం ఇతర శాఖలతో కలిసి ఇప్పటికే వర్షాల కారణంగా ప్రమాదకరంగా మారుతున్న రహదారులు, చెరువులు, వాగులు, నదుల వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా పటిష్టమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలియజేసారు. వరదల్లో చిక్కుకుని ఆపదలో ఉన్న వారిని రక్షించడానికి జిల్లా పోలీస్ శాఖ తరపున 24 గంటలు అందుబాటులో ఉండేవిధంగా డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచడం జరిగిందని తెలిపారు. ప్రజలు ఎవరైనా విపత్కర పరిస్థితులను ఎదుర్కొంటున్నట్లయితే వెంటనే డయల్ 100 కి ఫోన్ చేసి సమాచారం అందించి పోలీసు వారి సేవలను పొందాలని కోరారు.ప్రమాదాలు వాటిల్లకుండా పోలీసు వారు చేపట్టే చర్యలకు ప్రజలు సహకరించాలని ఈ సందర్భంగా ఎస్పీ విజ్ఞప్తి చేశారు.

## కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

### ఎం ఎల్ ఏ జారే ఆదినారాయణ..



**దమ్మపేట, సూర్య (మేజర్‌న్యూస్) –** బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండంతో ఆస్నా తుఫాను కారణంగా ఎడతెరువు లేని వర్షాలకు వాగులు వంకలు ఏకమై ప్రవహిస్తున్నాయి. కురుస్తున్న భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ కోరారు. ఈ క్రమంలోనే వరద నీరు అధికంగా ప్రవహించే రహదారులలో ప్రయాణించవద్దని, దూర ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ప్రయాణాలను వాయిదా వేసుకోవాలన్నారు.అవసరమైతే తప్ప ఇళ్లలో నుంచి బయటికి రావద్దని, మట్టి గోడలతో ఉన్న పూరిగుడిసెల నివాసితులు సురక్షితమైన ప్రదేశాలకు చేరుకోవాలని అన్నారు.ఈ దిశలోనే నోరు లేని మూగజీవాలను వరదలు ప్రవహించే స్థానాలలో ఉంచవద్దని, విద్యుత్ సరఫరా సమయంలో కరెంటు స్తంభాలను ముట్టుకోవద్దని, ఇళ్లల్లో ఉన్న కరెంటు స్విచ్ బోర్డులను తడిచేతులతో ముట్టుకోవద్దని సూచించారు . ఎటువంటి ప్రమాదాలు సంభవించిన తక్షణమే స్థానిక అధికారులకు తెలియపరచాలని ఆయన ప్రజలను కోరారు.

## ముంపు బాధితులకు అండగా నిలబడదాం

### పార్టీ శ్రేణులు, స్వచ్ఛంద సంస్థలు స్పందించాలి

### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా




**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) –** జిల్లాలో భారీగా కురుస్తున్న వర్షాలకు వందలాది కుటుంబాలు నిరాశ్రయులుగా మారారని వారికి అండగా నిలబడి సహాయక చర్యలు, పునరావాస ఏర్పాట్లలో ప్రతి ఒక్కరం సహకారాన్ని అందించి అండగా నిలబడాలని సిపిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా కోరారు. కిన్నెరసాని, ముర్రేడు వాగు, గోధుమవాగు పరివాహక ప్రాంతాలను సందర్శించిన అనంతరం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్'లో అయన మాట్లాడారు. రెండురోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు జిల్లా వ్యాపితంగా వందలాది కుటుంబాలు నిరాశ్రయులుగా మారారని, కిన్నెరసాని, గోదావరి పరివాహక గ్రామాల్లో పరిస్థితి తీవ్రంగా ఉందని, ముంపుబారిన పది ప్రజలు, ముఖ్యానంగా గిరిజనులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారన్నారు. వారిని ఆదుకునేందుకు ప్రతి ఒక్కరు ముందుకు రావాలని, ప్రభుత్వ అధికారులను అప్రమత్తం చేసి వారికి సహకరించాలని సూచించారు. పార్టీ శ్రేణులు, స్వచ్ఛంద సంస్థలు ముంపు సమస్యపై స్పందించి సహాయ సహకారాలు అందించాలని కోరారు. అత్యవసర పనిపై హైదరాబాద్ వెళ్లిన కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు ఎప్పటికప్పుడు పరిస్థితులను సమీక్షింస్తున్నారని, ఇప్పటికే వివిధ శాఖా అధికారులతో మాట్లాడి తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారని, బాధితుల నుంచి అందిన సమాచారాన్ని అధికారులకు వివరించి అప్రమత్తం చేస్తున్నారని సాబీర్ పాషా తెలిపారు.




## ఆగస్టు నెల ఇల్లందు ఏరియా బొగ్గు ఉత్పత్తి 127శాతం




**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు ఏరియా ఆగస్టు నెల బొగ్గు ఉత్పత్తి 127% వచ్చిందని ఏరియా జి.యం జాన్ ఆనంద్ తెలిపారు. ఆగస్టు–2024 నెలకు నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి 2.59 లక్షల టన్నులకు గాను 3.29 లక్షల ట న్నుల బొగ్గు తీసి మొత్తం 127 శాతం ఉత్పత్తి చేయడం జరిగిందన్నారు. అలాగే 0.03 లక్షల టన్నుల బొగ్గు రైల్వే మార్గం ద్వారా, %జూజూ% 0.62 లక్షల టన్నులు రోడ్డు మార్గం ద్వారా మరియు ఆర్.సి.హెచ్.పి ద్వారా టన్నుల బొగ్గు బట్వాడా చేయడం జరిగిందని తెలిపారు. అదేవిధంగా ఆగష్టు నెలలో 1 రేకుల ద్వారా బొగ్గు రవాణా చేసామని, ఇల్లందు ఏరియా కు కేట0చిన వార్షిక బొగ్గు లక్ష్యం 14.39 లక్షల టన్నులకు గాను 16.76 లక్షల టన్నులు బొగ్గు ఉత్పత్తి చేసి 116 శాతంతో నిలిచిందని పేర్కొన్నారు. ఇల్లందు ఏరియాలో రక్షణతో కూడిన బొగ్గు ఉత్పత్తికి కృషి చేసిన సంబంధిత అధికారులు, సూపర్వైజర్స్, యూనియన్ నాయకులకు, ఉద్యోగులకు జి.యం ప్రత్యేకం అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ నరసింహ రాజు, డిజియం(పర్సనల్)జివి మోహన్ రావు, సీనియర్ పర్సనల్ అధికారి సాయి స్వరూప్ తదితరులు పాల్గొన్నారు.

## ఎడతెరిపిలేని వర్షాలతో నేలకు ఒరిగిన పత్తి పంట

**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** ఎడతెరిపిలేని వర్షాలతో టేకులపల్లి మండలంలోని పలు గ్రామ పంచాయతీలకు చెందిన రైతులకు సంబంధించిన పత్తి పంట నేలకుఒరిగిందని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. శంభుని గూడెం గ్రామం పోలేబోయిన వరప్రసాద్ పత్తి చేను మొక్కలు వర్షం కారణంగా వరదకు గురైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. పెరిగిన పెట్టుబడులకు సరైన దిగుబడి రాక ఇబ్బందులు పడుతున్నతరుణంలో, ఎడతెరిపిలేని వర్షాలతో వరదకు గురైన పత్తి పంట రైతులను గుర్తించి నష్టపరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.



# పొంగి ప్రవహిస్తున్న బుగ్గవాగు

**-ఖమ్మం -మహబూబాద్ జిల్లాలకు నిలిచిన రాకపోకలు**

**-అలుగులు పడ్డచెరువులు కుంటలు**











**కామేపల్లిసూర్య మేజర్ న్యూస్**

గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాలకు బుగ్గ వాగు ప్రధాన రహదారి పైనుండి పొంగి ప్రవహిస్తు ఉండటంతో ఖమ్మం -మహబూబాద్ జిల్లాలకు రాకపోకలు పూర్తిగా నిలిచి పోయాయి అయ్యాయి. మండలంలోని పలు చెరువులు, కుంటలు మత్తడి పోస్తూ ఉండడంతో రైతులలో ఆనందం వ్యక్తం అవుతుంది. మండలంలోని బండిపాడు గ్రామ సమీపంలో ఉన్న బుగ్గ వాగు ఆదివారం పొంగి రహదారిపై ప్రవహించడంతో రెండు జిల్లాలకు ప్రయాణికుల రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. బుగ్గ వాగు ఉధృతిని సింగరేణి రూరల్ సిఐ తిరుపతి రెడ్డి, ఎస్సై సాయి కుమార్, తహసిల్దార్ సుధాకర్, ఆర్ ఐ సక్రు, రుక్కి తండా గ్రామపంచాయతీ కార్యదర్శి రాజేష్ ,పంచాయతీ సిబ్బంది, ఐబీ అధికారులు తదితరులు పరిశీలించారు. వారు బుగ్గ వాగు వద్ద ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకొని ప్రధాన రహదారికి ఇరువైపులా అడ్డంగా ట్రాక్టర్లు నిలిపివేశారు. ఇప్పుటి వరకు మండలంలో మోస్తారు వర్షాలు కురవడంతో చెరువులు, కుంటలు నిండాకపోవడంతో వరి సాగు చేసే రైతులు వర్షాల రాక కోసం ఆకాశం వైపు ఎదురు చూపులు చూశారు. రెండు రోజుల నుంచి కురుస్తున్న భారీ వర్షాలకు చెరువులు కుంటలు నిండి అలుగు పోస్తూ ఉండటంతో రైతులలో ఆనందం ఉప్పొంగుతుంది. భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో పాఠశాల ఆవరణలలో వర్షం నీరు నిలిచిపోవడంతో అవి చిన్నపాటి చెరువులను తలపిస్తున్నాయి.

# వరద బాధితులకు పులిహెూర ప్యాకెట్ల పంపిణీ

**-సిపిఎం ఖమ్మం జిల్లా కమిటి**



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మంలో గత 3 రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు నిరాశ్రయుల్కెన బాధితులకు వంకాయలపాటి వెంకయ్య చౌదరి (వివిసి) ట్రస్ట్ సిపిఎం ఆధ్వర్యంలో వివిసి మేనేజర్లు వెంకన్న, కిరణ్, సిపిఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావులు నగరంలోని ముస్తాఫానగర్, రోడ్ నెం.10లో వరద బాధితులకు పులిహెూర పొట్లాలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా పార్టీ జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు మాట్లాడుతూ వివిసి ట్రస్ట్ గత అనేక సంవత్సరాలుగా సేవా కార్యక్రమాలు నిర్వహించడంలో ముందుందని, నేడు నగరంలో సుమారు 1000 మంది వరద బాధితులకు పులిహెూర ప్యాకెట్లు పంపిణీ చేయడం అభినందించదగిన విషయమని అన్నారు. గతంలో కరోనా సమయంలో కూడా రోగులకు ఉచిత వైద్యం అందించడం, మందులు పంపిణీ చేయడం జరిగిందని గుర్తు చేశారు. భవిష్యత్‌లో కూడా వివిసి ఇలాంటి సామాజిక సేవలు ఇంకా కొనసాగించి ప్రజలకు సేవ చేయాలని కోరుతూ ట్రస్ట్ చైర్మన్ వంకాయలపాటి రాజేంద్రప్రసాద్‌కు ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.విక్రం, జిల్లా కమిటి సభ్యులు ఎం.ఎ.జబ్బార్, బండారు రమేష్, దొంగల తిరుపతిరావు, ఎస్.కె.బషీరుద్దీన్, నాయకులు వై.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

# పంట కాలవలు తలపిస్తున్న వైరా మున్సిపాలిటీ రోడ్లు

**-వైరా డ్రెయినేజీలకు మోక్షం ఎప్పుడు**

**-వర్షాకాలంలో విష జ్వరాలకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణం**

**-సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు సుంకర సుధాకర్**







**వైరా.సూర్యమేజర్ న్యూస్‌టీం-**

వైరా మున్సిపాలిటీగా మారినప్పటి నుంచి పేరుకు మున్సిపాలిటీ తప్ప అదనంగా అభివృద్ధికి ప్రభుత్వం కేటాయించిన నిధులు శూన్యమని, కానీ మున్సిపాలిటీ పేరుతో అన్ని రకాల పన్నులు పెరిగాయని, అన్ని వర్గాల ప్రజలపై అదనపు భారం పడిందని, ప్రజల ఆరోగ్యం గురించి ప్రభుత్వం పేపర్ ప్రకటనలు తప్ప ఎటువంటి ప్రయోజనం లేదని, “గుడ్డి ఎద్దు చేలో పడ్డట్లు” చందంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిధులు ప్రకటనలు చేస్తున్నారని సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు, వైరా పట్టణ కార్యదర్శి సుంకర సుధాకర్ విమర్శించారు. గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు వైరా మున్సిపాలిటీలో జలమయం అయిన పలు ప్రాంతాలను ఆదివారం సిపిఎం బృందం పరిశీలించింది. ఈ సందర్భంగా సుంకర సుధాకర్ మాట్లాడుతూ వైరా మున్సిపాలిటీలో సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడం వలన వరద నిటితో వైరా రోడ్లు పంట కాలువలను తలపిస్తున్నాయని, మురికి నీరు చాలా ఇండ్లలోకి చేరిందని, వర్షాకాలంలో విష జ్వరాలకు ప్రభుత్వ నిర్లక్ష్యమే కారణమని విమర్శించారు. గ్రామ పంచాయతీలకు, మున్సిపాలిటీలకు వర్షాకాలం సీజన్లో ప్రారంభానికి ముందుగానే ప్రభుత్వం నిధులు కేటాయించి, వాటి పరిధిలో ఏ ఏ అవసరాలు అతి ముఖ్యమో వాటి ప్రాధాన్యత ప్రకారం స్థానిక పాలకవర్గం చేయాల్సిన పని ప్రతిదానికీ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా నిధులు కేటాయిస్తున్నారని, దీనివలన ఆ నిధులు దేనికి కెటాయిచారో ఆ పనులు చేయటంతో తక్షణ అవసరాలు తీరిక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, రాబోయే కాలంలో వైరా మున్సిపాలిటీ మాస్టర్ ప్లాన్ తో డ్రైనేజీ సిస్టమ్ ఏర్పాటు చేసి వరదల భారీ నుండి ప్రజలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం) వైరా పట్టణ కమిటీ సభ్యులు కొంగర సుధాకర్, మాడపాటి మల్లిఖార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# వరుణుడి ఉగ్ర రూపం

**- పెనుబల్లి మండలంలో కుండపోత వర్షం**

**-భారీ వర్షాలకు రోడ్లన్నీ జలమయం**

**-నీట మునిగిన ఎస్సీ కాలనీలోని పలు ఇల్లు**

**-నిద్రాహారాలు లేక ఎస్సీ కాలనీవాసుల ఇక్కట్లు**









**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సత్తుపల్లి శాసనసభ్యులు రాగమయి దయానందంలో ఎప్పటికప్పుడు పరిస్థితిని పర్యవేక్షిస్తూ అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరగకుండ సహాయక చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. శనివారం రాత్రి నుంచి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి పెనుబల్లి మండలంలో గ్రామాలలోని ప్రధాన రహదారులు జలమయమ య్యాయి. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం కారణంగా గత మూడు రోజుల నుండి విస్తారంగా వర్షాలు కురుస్తున్నాయి. భారీ వర్షాలకు వాగులు, వంకలు, డ్రైనేజీలు పొంగిపొర్లుతున్నాయి. రాథోని చెరువు, లంకసాగర్ జలాశయం అలుగు పరుతున్నాయి. పలు గ్రామాలలో వాగులు పొంగి రాకపోకలు స్తంభించి పోయాయి. మండల కేంద్రం పెనుబల్లి, వియ్యం బంజర గ్రామాల్లోని జాతీయ రహదారిపై భారీగా వరద నీరు ప్రవహిస్తుంది. జాతీయ రహదారులపై వరద నీరు ప్రవహించడంతో వాహనదారులు ఇక్కట్లకు గురయ్యారు. వియ్యం బంజర గ్రామంలోని ఎస్సీ కాలనీలో వరద వృద్ధికి పలు ఇల్లు నీట మునిగాయి. ఇళ్లల్లోకి మోకాళ్ళ లోతు పైగా నీరు ప్రవేశించడంతో ఎస్సీ కాలనీ వాసులు భయభ్రాంతులకు గురయ్యారు. నిద్రాహారాలు లేక నానా ఇబ్బందులు పడ్డారు. కొత్త కారాయి గూడెం, గంగదేవి పాడు, భయనగూడెం, ఇతర గ్రామాల్లో రోడ్లపై వరద నీరు ప్రవహించింది. విఎం బంజర్ బస్టాండ్, హనుమాన్ టెంపుల్, పాత ఎస్బీబీ బ్యాంక్, రింగ్ సెంటర్ లలో వరద నీరు నిలిచిపోయి వాహనదారులు, సామాన్య ప్రజానీకం అసౌకర్యానికి గురయ్యారు. రోజువారి జనజీవనం స్తంభించిపోయింది. దుకాణాల్లోకి, లోతట్టు ప్రాంతాలలో వరద నీరు నిలిచిపోయింది. సరైన డ్రైనేజీ వ్యవస్థ లేకపోవడంతో ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఇళ్ల నిర్మాణాలలో సరైన పద్ధతులు అవలంబించకుండా ఇష్టానుసారంగా మెరకలు ఏర్పాటు చేసి కాంక్రీట్ కట్టడాలు నిర్మించడంతో వరద నీరు సాఫీగా ప్రవహించడానికి అడ్డుగా నిర్మాణాలు చేపట్టడంతో వర్షానికి వరద నీరు రోడ్లపైకి ఇళ్లల్లోకి పోటెత్తుతున్నాయని స్థానిక ప్రజలు విమర్శిస్తున్నారు. అధికారులు అన్ని రకాల చర్యలు చేపడుతున్నప్పటికీ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న కుండ పోత వర్షాలకు వరద నీరు రోడ్లపైకి ఇళ్లల్లోకి ప్రవేశించడంతో స్థానిక ప్రజలు నానా ఇబ్బందులు గురవుతున్నారు.

# సహాయక చర్యల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మట్ట రాగమయి

**-నియోజకవర్గ వ్యాప్తంగా భారీ వర్షాలు**

**- అప్రమత్తంగా ఉండాలని అధికారులకు ఆదేశం**

**- సహాయక చర్యలో పాల్గొనాలని పార్టీ శ్రేణులకు పిలుపు**

**సత్తుపల్లి/ పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

భారీ వర్షాలకు సత్తుపల్లి నియోజకవర్గ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్ట రాగమయ దయానంద్ విజ్ఞప్తి చేశారు. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం ప్రభావంతో సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా గత మూడు రోజుల నుంచి భారీ వర్షాలు కురుస్తున్నాయి. ఎమ్మెల్యే రాగమయి నియోజకవర్గ వ్యాప్తంగా అధికారులను, పోలీసు యంత్రాంగాన్ని అప్రమత్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు గ్రామాల్లోని సహాయక చర్యలో పాల్గొనాలని సూచించారు. సత్తుపల్లి మండలంలోని పలు లోతట్టు ప్రాంతాలలో పర్యటించి ఆమె పరిశీలించారు. భారీ వర్షాలదృష్ట వాతావరణ శాఖ ఖమ్మం జిల్లాకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. రాబోయే రెండు మూడు రోజులు కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున సత్తుపల్లి నియోజకవర్గం లోని ప్రజల అప్రమత్తంగా ఉండాలని ఎమ్మెల్యే రాగమయి కోరారు. అత్యవసర పరిస్థితుల్లో తప్ప ప్రజలందరూ





బయటకు వెళ్ళవద్దని ప్రయాణాలు రద్దు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. భారీ వర్షాల నేపథ్యంలో మున్సిపల్ విద్యుత్ వాయిద్య ఆరోగ్య రెవెన్యూ అధికారులు అప్రమత్తంగా ఉండాలని అవాంఛనీ కటనలు జరగకుండా జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. నియోజక వర్గంలో భారీ వర్షాలకు వాగులు, వంకలు, నాళాలు, డ్రైనేజీలు పొంగి పొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాల్లో నీరు నిల్వ లేకుండా పంచాయతీ, మున్సిపాలిటీ సిబ్బంది పటిష్ట చర్యలు చేపట్టాలని సూచించారు. అధికారుల సమన్వయంతో ప్రాణ,ఆస్తి నష్టం జరగకుండా అధికారులు పోలీస్ శాఖ ఒక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పలు గ్రామాల్లో వరద నీరు ఇళ్లలో ప్రవేశించాయి. ఎమ్మెల్యే రాగమయి, కాంగ్రెస్ నేత మట్టా దయానంద్ స్వయంగా నీట మునిగిన ఇళ్లను పరిశీలించి బాధిత కుటుంబాలకు అండగా







ఉంటామని మనోధైర్యాన్ని కల్పించారు. సిద్ధారం రోడ్ లోని నాళాలు పొంగి రోడ్లపై వరద నీరు ప్రవేశించడంతో జెసిబి సహాయంతో వరద నీరు లోతట్టు ప్రాంతానికి వెళ్లేలా అధికారులతో కలిసి ఎమ్మెల్యే రాగవ ుయి దయానంద్ సహాయక చర్యల్లో పాల్గొన్నారు. నాయకులు కార్యకం ్తలు నియోజకవర్గ వ్యాప్తంగా సహాయక చర్యల్లో పాల్గొని ప్రజలను అప్రమత్తం చేయాలని కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

# చిరస్మరణీయుడు నాగేశ్వరరావు

**-డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్**



**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని రాయి గూడెం గ్రామానికి చెందిన నాయిని నాగేశ్వరావు ఎంతో నిబద్ధతగల వ్యక్తిగా జీవించాడని నేటి తరానికి ఆయన మార్గదర్శకుడిగా నిలిచాడని ఆయన కొనియాడారు ఆయన కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందనిఅన్నారు ఈ కార్యక్రమంలోకొప్పుల వెంకన్న. పరిమశెట్టి సాంబయ్య. చెన్నైబోయిన వీరబాబు.ఉబ్బని నాగార్జున. ఓరుగంటి యుగంధర్. సైదులు గుగులోతు రవి తదితరులు పాల్గొన్నారు

# విస్తారమైన వర్షాలతో నీట మునిగిన పొలాలు...

**-పొంగిపొర్లుతున్న చెరువులు...నీట మునిగిన రహదారులు**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల పరిధిలోని నాచేపల్లి,బాణాపురం మంగాపురం నుండి నేలకొండపల్లి వెళ్లే గంగమ్మ తల్లి దేవస్థానం ప్రక్కన వాగు పొంగి పొర్లుతున్న ప్రవాహానికి బాణాపురం...మంగాపురం తండా వెళ్లే రహదారి పై నీటి ప్రవాహం ఇస్తారంగా కొనసాగుతుంది . ఇస్తారమైన నీటి ప్రవాహంతో రహదారి నీట మునిగి ప్రజలు వెళ్లవలసిన ప్రయాణం ఆపుకొని చుట్టూ వెళ్లే ప్రయత్నం చేశారు. వాగు పరివాహక ప్రాంతాలలో ఉన్న పంటలు పూర్తిగా నీట మునిగాయి. పైనంపల్లి గ్రామం వద్ద పాత బ్రిడ్జి పై అంచు అనుకొని నీటి ప్రవాహం ఇస్తారంగా కొనసాగుతుంది. అధికారులు ప్రజలను అప్రమత్తం చేసేందుకు... నీటి ప్రవాహం ఉన్న ప్రాంతాలను పరివేక్షించారు. ప్రజలను అప్రమత్తం చేశారు.నీటి ప్రవాహం వైపు ఎవరు వెళ్లొద్దని సూచించారు.

# ఆకెర్ వాగు వరదలో కొట్టుక పోయి శాస్త్రవేత అశ్విని మృతి..

**-ఆకేరులో శవమై తెలిన యువశాస్త్రవేత డాక్టర్ అశ్విని..**

**-లభించని తండ్రి నూనావత్ మోతిలాల్ ఆచూకి..**










**సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్1)**

మండలం గంగారంతండ నుండి బయలుదేరి డిల్లీకి విమానంలో వెళ్ళటానికి హైదరాబాద్ విమానాశ్రాయినికి వెళ్తూ వరద చిక్కుకోని యువశాస్త్రవేత డాక్టర్ నూనావత్ అశ్విని వరద ప్రవాహంలో కొట్టుక పోయి మృతి చెందిన ఘటన సోమవారం చోటుచేసుకుంది.దీనికి సంబంధించి వివరాలు ఇలా ఉన్నాయి. కారేపల్లి మండలం గంగారంతండాకు చెందిన డాక్టర్ నూనావత్ అశ్విని తన ప్రతిభతో వ్యవసాయ పరిశోధన రంగంలో సైటిస్ట్‌గా డిల్లీలో పని చేస్తుంది.అగష్టు 29న సోదరుడి వివాహ నిశ్చయ వేడుకకు హాజరైన అమె తిరిగి డిల్లీకి విమానంలో వెళ్ళటానికి తన తండ్రి నూనావత్ మోతీలాల్‌తో కలిసి కారులో హైదరాబాద్ విమానాశ్రానికి బయలుదేరారు. మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం ఆకెరు వాగు పొంగి పోర్లుతుండటం ఆ నీరు బ్రిడ్జీ పై నుండి ఉధృతంగా ప్రవహిస్తుంది. ఆ వరద నీటిలో చిక్కుకున్న కారు వరద తాకిడి అదుపు తప్పి వాగులోకి దూసుకెళ్ళింది.తాము ప్రయాణిస్తున్న కారు వాగులోకి కొట్టుక పోయిందని తమకు మెడ వరకు నీళ్లు వచ్చాయని తండ్రి,కూతుర్లు ఫోన్‌లో చివరిసారిగా తమ బంధువులకు చెప్పారు.తర్వాత వారి ఫోన్లు పనిచేయక పోవటంతో వారి ఆచూకి కోసం కుటుంబ సభ్యులు అందోళనకు చెందుతున్నారు. శవమై తెలిన డాక్టర్ అశ్విని విధులలో చేరటానికి డిల్లీకి వెళ్తున్న యువశాస్త్రవేత డాక్టర్ అశ్విని మరిపెడ మండలం పురుషోత్తమాయగూడెం ఆకెరు వాగు వరదలో కారు చిక్కుకోని గల్లంతు కాగా అమె మృతదేహం సమీపం ప్రాంతంలో గజఈతగాళ్లు అధికారులు గాలింపుచర్యలతో లభించింది.అమె తండ్రి నూనావత్ మోతిలాల్ ఆచూకి ఇంక లభించలేదు.పల్లెటూరులో పుట్టిన పట్టుదలతో అంచెలంచెలుగా ఎదుగుతూ వ్యవసాయ రంగంలో నూతన అవిష్కరణలకు బీజం వేస్తున్న డాక్టర్ అశ్విని ప్రతిభ పాటవాలకు అనేక అవార్డులు పొందింది.ఈ ఏడాది ఏప్రిల్ 19,20,21 తేదిలలో రాయపూర్‌లో జరిగిన అంతర్జాతీయ 4వ అగ్రిమీట్‌లో ఉత్తమ యవశాస్త్రవేత అవార్డును పొందారు. ఎంతో భవిష్యత్తు ఉన్న డాక్టర్ అశ్విని మృతి కారేపల్లి మండల ప్రాంత వాసులలో విషాదం నింపింది.

# ఎస్సీలు ఏర్పాటు చేసుకున్న యాభై ఎకరాల చాపల చెరువు

**-నీటి పాలైన చేపలు...కోటి రూపాయలు నష్టం**

**-ప్రభుత్వం ఆదుకొని నష్టపరిహారం అందించాలని**

**-వెల్లడించిన సంఘ అధ్యక్షుడు రామదాసు,కార్యదర్శి వెంకటేశ్వర్లు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మండల పరిధిలోని బైరవునిపల్లి గ్రామంలో ఎస్సీ మాదిగల చేపల కుంటల అభివృద్ధి సంఘం కు చెందిన 50 ఎకరాల చేపల చెరువులు పూర్తిగా నీట మునిగినట్లు సంఘం అధ్యక్షుడు పెద్దపాక రామదాసు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఆంధ్ర ప్రాంతానికి చెందిన రాంబాబు అనే చాపల వ్యాపారి లీజుకు తీసుకొని చేపల పెంపకం నడిపిస్తున్నట్లు తెలిపారు. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు చాపల చెరువు నీట మునిగి కోటి రూపాయలు నష్టం వాటిలినట్లు తెలిపారు. ఊర చెరువు కింద రైతుల వ్యవసాయ భూమి 250 ఎకరాలు ముంపుకు గురైనట్లు తెలిపారు.మత్స్య శాఖ అధికారులు,వ్యవసాయ శాఖ అధికారులు ప్రాంతాలను పరిశీలించి నష్టపోయిన రైతులను,నష్టపోయిన చేపల చెరువు యజమానులను... ప్రభుత్వ అధికారులు పరిశీలించి ఆదుకోవాలని కోరారు.మాదిగల చేపల చెరువులను మత్స్యశాఖ అధికారులు పరిశీలించి ఆదుకోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో చేపల కుంటల అభివృద్ధి సంఘం అధ్యక్షుడు పెద్దపాక రామదాసు,( పధాన కార్యదర్శి పెద్దపాక వెంకటేశ్వర్లు,ఉపాధ్యక్షుడు పెద్దపాక వెంకటేశ్వర్లు,మాజీ అధ్యక్షుడు పెదపాక వెంకటేశ్వరరావు,పెద్దపాక మదర్,పెద్దపాక సత్యం, సంఘ సభ్యులుపెద్దపాక కంచర్ల వెంకన్న,వెంకటేశ్వర్లు, మల్లేశ్వరరావు, మాతంగి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు మధిర పట్టణం అతలాకుతలం

**-వరద సహాయక చర్యలను స్వయంగా పర్యవేక్షించిన డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**











**మధిర, సూర్య మేజర్ న్యూస్:**

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం వల్ల ఎడతెరిపి లేకుండా కురిసిన భారీ వర్షాల వల్ల మధిరలో నదులు, వాగులు, వంకలు పొంగి మధిర మున్సిపాలిటీ లో జలప్రళయంనీట మునిగిన ముస్లిం కాలనీ ఎన్జీవోస్ కాలనీ బంజారా కాలనీ శ్రీనగర్ కాలనీ ముస్లిం బజార్ యాదవ బజార్ నడక బజార్ ఏరియాఎక్కడికి అక్కడికి అంతర్గత రహదారులన్నీ జలమయంతోఇబ్బందులు ప్రజలు పడుతు రాత్రంతా జాగారం చేసి భయాందోళన వున్న విషయాన్ని తెలుసుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అర్ధాంతరంగా కరీంనగర్ పర్యటనను రద్దు చేసుకొని హుటాహుటీన అర్ధరాత్రి మధిరకు చేరుకుని సహాయక చర్యలను పర్యవేక్షించారు. మధిర మండలం వంగవీడు గ్రామానికి చెందిన మత్స్యకార సభ్యుడు తోటపల్లి వెంకటేశ్వర్లు వలను తొలగించేందుకు బుగ్గ వాగు లోకి వెళ్లి చిక్కుకున్నాడు.విషయం తెలుసుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జిల్లా కలెక్టర్, ఖమ్మం పోలీస్ కమిషనర్ ను, అప్రమత్తం చేశారు. బుగ్గ వాగు మధ్యలో చిక్కుకున్న వెంకటేశ్వర్లు బయటకు తీసుకురావడానికి తీసుకోవలసిన జాగ్రత్తలు, సూచనలు ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశిస్తూ పర్యవేక్షించారు. అర్ధరాత్రి రెండు గంటల సమయంలో బుగ్గ వాగు వద్దకు చేరుకున్న డిప్యూటీ సీఎం, జిల్లా కలెక్టర్, ఖమ్మం పోలీస్ కమిషనర్ పరిస్థితినిసమీక్షించారు.

**కలెక్టర్, సీపీతో పరిస్థితిని సమీక్షించిన డిప్యూటీ సీఎం**

మంచిర్యాల జిల్లా చెన్నూరు వెళ్లవలసిన పర్యటనను అర్ధాంతరంగా వాయిదా వేసుకుని హుటాహుటీన మధిరకు పయనమైన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మార్గ మధ్యలోనే ఖమ్మం కలెక్టర్, ఖమ్మం పోలీస్ కమిషనర్, ఖమ్మం కార్పొరేషన్, మధిర రెవెన్యూ, మున్సిపల్ అధికారులతో ఫోన్లో మాట్లాడి పరిస్థితిని సమీక్షించి వారికి పలు సూచనలు చేశారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కోరారు. అధికారులు అలర్ట్ గా ఉండాలని ఆదేశించారు. వాగులు, వంకలు నదులు పొంగుతున్న నేపథ్యంలో ప్రజలకు ప్రత్యామ్నాయ రవాణా మార్గాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను క్యాంపులకు తరలించాలని.. అక్కడ వారికి ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలన్నారు.

**అర్ధరాత్రి పునరావాస కేంద్రం పరిశీలన**

లోతట్టు ప్రాంతాల ప్రజలను మధిర 100 పడకల ఆసుపత్రిలో పునరావాస కేంద్రం ఏర్పాటు చేయగా అర్ధరాత్రి కేంద్రానికి డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేరుకున్నారు. పునరావాస కేంద్రంలో ఉన్న లోతట్టు ప్రాంతాల ప్రజలతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. అన్ని విధాలుగా ఆదుకుంటుందని ఎలాంటి ఆందోళన అవసరం లేదన్నారు. పునరావాస కేంద్రంలో ఉన్న వారికి ఆహారం అందించడంతో పాటు వారి ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని అధికారులకు సూచించారు.

**యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరించాలని అధికారులకు ఆదేశం**

ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా మధిర నియోజకవర్గంలో ఏర్పడిన విద్యుత్ అంతరాయంపై ఎన్పీడీసీఎల్ సీఎండీ వరుణ్ రెడ్డి తో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క సమీక్షించారు. మధిర పట్టణంలోని విద్యుత్ సబ్ స్టేషన్ లోకి వరద నీరు ప్రవేశించడంతో అందులోనే రెండు ట్రాన్స్ఫార్మర్ లు కొంత మేర నీటిలో మునిగాయని,. సబ్ స్టేషన్ పరిధిలోనే ఉన్న 11 ఫీడర్ లకు అంతరాయం వాటిల్లిందని, ఇందులో రెండు ఫీడర్లు గ్రామీణ ప్రాంతానికి చెందినవని, పట్టణ ఫీడర్లకు ప్రత్యామ్నాయ ఫీడర్ ద్వారా విద్యుత్తును పునరుద్ధించామని వివరించారు. మధిర, ఎర్రుపాలెం బోనకల్లు మండలాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడగా విద్యుత్ శాఖ సిబ్బంది భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా శ్రమించి అన్ని గ్రామాలకు యుద్ధ ప్రాతిపదికన విద్యుత్ సరఫరా చేశారని జిల్లా విద్యుత్ శాఖ ఎస్ ఈ సురేందర్ వివరించారు.ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విద్యుత్ పునరుద్ధరణకై నిన్నటి నుంచి రాత్రింబవళ్లు వర్షంలో పనిచేస్తున్న విద్యుత్ సిబ్బందికి, అధికారులకు ధన్యవాదాలు తెలిపారు. ఉద్యోగ ధర్మం కాకుండా సమాజ సేవ భావంతో పని చేస్తున్నందుకు విద్యుత్ శాఖ సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.

**అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ డిప్యూటీ సీఎం**

ఖమ్మం జిల్లాలో అత్యధిక వర్షపాతం నమోదు కావడంతోపాటు మధిర నియోజకవర్గంలో పరిధిలోని ఏర్రుపాలెం మధిర మండలాల్లో అత్యధిక వర్షం నమోదయింది. మధిర ఎం ఆర్ ఓ కార్యాలయంలో డిప్యూటీ సీఎం అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్రంలో జిల్లాల వారీగా జిల్లాలో నెలకొన్న వర్షాభావ పరిస్థితులు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. అన్ని శాఖల అధికారులు ప్రజలకు ఇబ్బంది కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. రాష్ట్రం లోని జిల్లాల వారీగా విద్యుత్ సరఫరా గురించి క్షేత్రస్థాయిలో ఉన్న ఎన్పీడీసీఎల్ నలుగురు సీ ఈ లు, 16 మంది ఎస్ ఈ లు, 40 మంది డీ ఈ లతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడి అక్కడి పరిస్థితులను తెలుసుకున్నారు.

# రహదారుల పైన ప్రవహిస్తున్న వరద ఉధృతి..

**-జలమయంగా కారేపల్లి కస్తూర్బా గురుకుల విద్యాలయం..**

**-భారీ వర్షాలతో వాగులు పొంగి నిలిచిన రాకపోకలు..**





**సింగరేణి కారేపల్లి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి సెప్టెంబర్1)మండలం తుఫాన్ వర్షపు దెబ్బకు కారేపల్లి మండలం అతులాకుతలం అవుతుంది.ఆదివారం తెల్లవారు జామున భారీ వర్షంతో కారేపల్లిలోని కస్తూర్భాగాంధీ విద్యాలయం జలమయమైంది.విద్యాలయం క్రింది ఫ్లోర్‌లోకి వరద నీరు చేరటంతో విద్యార్థులకు పై అంతస్తులో ఆశ్రయం కల్పించారు.విద్యాలయ ప్రాంగణంలోకి నడుములోతు నీళ్లు రావటంతో విద్యాలయంలోకి వెళ్ళటానికి వీలు లేకుండా అయింది.విద్యార్థినుల అవస్థలపై భయాందోళనకు గురైన విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలను వరద నీటి నుండి బయటకు తీసుకవచ్చి ఇండ్లకు తీసుకవెళ్ళారు.విద్యాలయాన్ని సింగరేణి ఎస్సై ఎన్.రాజారాం,తహసీల్దార్ ఎస్.సంపత్‌కుమార్ కాంగ్రెస్ జిల్లా నాయకులు ఇమ్మడి తిరుపతిరావు, మేదరి వీరప్రతాఫ్(టోనీ),సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావులు సందర్శించి విద్యార్థినులకు, ఉపాధ్యాయులకు ధ్కైర్యం చెప్పారు.అధికారులు జెసీబీని రప్పించి నీటిని బయటకు పంపించే ఏర్పాట్లు చేశారు.

**వాగులు వంకలు పొంగి నిలిచిన రాకపోకలు..**





మండలంలో తుఫాన్ వర్షాలతో వాగులు,చెరువులు పొంగి పోర్లాయి.పేరుపల్లి సమీపంలోని బుగ్గవాగు, నాగరాజు కట్టు వరద ఉధృతితో గుంపెళ్ళగూడెం-పేరుపల్లి ఆర్ అండ్ బీ పై ఉన్నలో లోలేవల్ వంతెన పైకి నీళ్లు వచ్చి రాక పోకలు నిలిచి పోయాయి. రొట్టమాకురేవు గ్రామం వద్ద బుగ్గవాగు వరద పొంగిపొల్లింది.బుగ్గవాగు పక్కనే ఉన్న పేరుపల్లి డబల్‌బెడ్‌రూమ్ కేసీఆర్‌కాలనీలోకి నీళ్లు రావటంతో కాలనీవాసులు అందోళనకు గురవుతున్నారు.కారేపల్లి..ఇల్లందు, కారేపల్లి. పేరుపల్లి, ముత్యాలగూడెం, ఎర్రబోడు రోడ్లపై నుండి మోకాళ్లలోతు నీళు పోతుండటంతో ఆ దార్ల వెంట రాకపోకలు నిలిచిపోయాయి. తుఫాన్‌తో పంటలు నీటమునిగాయి. గాంధీనగర్ భూపతిరాయుని చెరువు, మాధారం పెద్దచెరువు అలుగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. కారేపల్లిలోని రైల్వే స్టేషన్ రోడ్డు మోకాళ్లలోతు నీటితో జలయమైంది. ఆప్రాంతంలో వరద నీరు వెళ్లే కాలువను రైల్వే అధికారులు మూసివేయటంతో నీరు ఇండ్లలోకి చేరి అవస్థలు పడుతున్నారు. ఆ వీధిలో రాకపోకలు నిలిచి పోయాయి. జేసీబీతో కాలువ చేసి నీటిని తరలించే ఏర్పాట్లు చేస్తున్నారు.



## 50వ డివిజన్ కాంగ్రెస్ నేత గొడవర్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వరదబాధితులకు అన్నదానం



**ఖమ్మం సెప్టెంబర్ 01.సూర్య మేజర్ న్యూస్**

గత రెండు రోజుల నుండి కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ఖమ్మం నగరంలో ని 50 డివిజన్ చెరువు కట్ట బజార్ లో నివసిస్తున్న పేద ప్రజల వందకు కు పైగా చాలా ఇండ్లు సగం వరకు నీటమునిగి నిరాశ్రులయ్యారు. నీటమునిగిన పేదల ఇండ్లను ఆదివారం ఉదయం 50వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు గొడవర్తి శ్రీనివాసరావు సందర్శించి పరామర్శించారు. అనంతరం మధ్యాహ్నం గొడవర్తి శ్రీనివాస రావు ఆధ్వర్యంలో చెరువు కట్ట బజార్ పేదల కు మరియు బ్రిడ్జి క్రింద గుడిసెలు వేసుకుని నివసిస్తున్న పేదలకు అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన డివిజన్ ప్రజలకు సేవలందించేందుకు ఎల్లవేళల అందుబాటు లో ఉంటానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో నాయకులు తుళ్లూరు గిరి, సోమ సత్యనారాయణ, మోదుగు అరుణ్ రాజు, నూకారపు కోటేశ్వరావు, నాగుల్ మీరా ఈ కార్యక్రమంలో పాల్గొని సహాయ సహకారాలు అందించారు.

## విద్యాసంస్థలకు సెలవు ప్రకటన



**ఖమ్మం, సెప్టెంబర్ 1: .సూర్య మేజర్ న్యూస్**

భారీ వర్షాల నేపథ్యంలో నేడు (సోమవారం) జిల్లాలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఒక ప్రకటనలో తెలిపారు.

జిల్లాలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు యాజమాన్య విద్యాసంస్థలకు జిల్లాలో నెలకొన్న తుఫాను, భారీ వర్ష పరిస్థితుల దృష్ట్యా (సోమ వారం) సెలవు ప్రకటించినట్లు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

# పొంగి పొర్లుతున్న వాగులు, చెరువులు







**ఉధృతంగా ప్రవహిస్తున్న కిన్నెరసాని**

**తీవ్రంగా నష్టపోయిన రైతులు**

**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)-** గత రెండు రోజులుగా ఎడతెరపకుండా కురు స్తున్న వర్షంతో జనజీవనం అస్తవ్యస్తంగా మారింది. బూర్గంపాడు మండలంలోని అనేక ప్రాంతాల్లో వదలని వర్షంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోబూర్గం పాడు మండలంలోని వాగులు, చెరువులు పొంగిపొర్లుతున్నాయి. ఇదే క్రమంలో కిన్నెరసాని వాగు ఉధృతంగా ప్రవహించడంతో లోతట్టు ప్రాంతాలైన ఉప్పుపాక, పినపాక పట్టి నగర్, సోంపల్లి, బూర్గంపాడులోని ముంపు ప్రాంతాలు లోతట్టు ప్రాంతాలోని పంట పోలాలు జలమ యంగా మారాయి.అదేవిధంగా కురుస్తున్న వర్షాల వల్ల మండలంలోని చెరువులలోకి నీరు అధికంగా చేరడంతో చెరువులు పొంగిపొర్లుతున్నా యి. మండలంలోని దోమల వాగు చెరువు ఉధృ తంగా ప్రవహించడంతో లోతట్టు ప్రాంతాల్లోని పొలాలు నీట మునిగాయి. అదేవిధంగా సార పాక, సుందరయ్య నగర్, ఒడియా క్యాంపు, గాంధీనగర్ తదితర లోతట్టు ప్రాంతాలు జలమ యంగా మారాయి. లోతట్టు ప్రాంత వాసులు అప్రమత్తంగా ఉండాలని అధికార యంత్రం అప్రమత్తమైంది. వరద ముంపు ప్రాంతాలలో తాసిల్దార్ ముజాహిద్ ,ఎంపీడీవో, జమలారెడ్డి, ఎస్ఐలు రాజేష్ ,నాగబిక్షం ఆయా ప్రాంతాలలో పర్యటించి ప్రజలకు సూచనలు చేశారు.

# భద్రాచలం లో3వ రోజుకు చేరిన మాలల నిరాహార దీక్షలు






**ఈ నెల 4న కలెక్టరేట్ ఎదుట మాలల నిరసన దీక్ష**

**నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింప చేసిన సొంది వీరయ్య,డేగల నరసింహారావు**

**ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా చేపట్టిన దీక్షలకు మద్దతు పెరుగుతుంది**

**దీక్షలకు సంఘీభావం తెలిపిన గిరిజన ఆదివాసి వివిధ సంఘాలు**

**షెడ్యూల్డ్ ఉపకులాల విభజన అంశం పార్లమెంటు పరిధిలో ఉంది**

**అల్లాడి పాల్ రాజు**

**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-** షెడ్యూల్డ్ కులాల వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి ఆధ్వర్యంలో భద్రాచలం మండల కేంద్రంలో అంబేద్కర్ సెంటర్‌లో ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాలని చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 3వ రోజుకు చేరాయి. పలువురు గిరిజన, ఆదివాసి, వివిధ సంఘాల నాయకులు సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి జిల్లా అధ్యక్షులు అల్లాడి పాల్ రాజు మాట్లాడారు.సుప్రీం కోర్టు ఇచ్చిన ఎస్సీ వర్గీకరణ తీర్పును రద్దు చేయాలని, షెడ్యూల్డ్ కులాల వర్గీకరణకు సానుకూలంగా సుప్రీ మిచ్చిన తీర్పుతో రాజ్యాంగం కల్పించిన హక్కులు మాలలు కోల్పోతున్నారని, షెడ్యూల్డ్ కులాల విభజనకు సంబంధించిన అంశంను పార్లమెంటు పరిధిలో ఉంటుందని, దేశంలోనే అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకు, బిజెపి తప్పుడు సలహాలు అందించి ఎస్సీ వర్గీకరణ విషయాన్ని తెరపైకి తీసుకు వచ్చిందని పేర్కొన్నారు. మోడీ ప్రభుత్వం ఓటు బ్యాంకు కోసం రాజకీయం లబ్ది పొందడానికి ఓ దళిత వర్గాన్ని వాడుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ అత్యున్నత న్యాయస్థానం పై మాకు గౌరవం ఉందని మాకు న్యాయం జరిగే వరకూ పోరాటం ఆగదని తెలియజేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అన్నదమ్ముల వలే కలిసి ఉన్న మాల, మాదిగలమధ్య యుద్ధ వాతావరణం సృష్టించి ఒక వర్గానికి కొమ్ము కాయడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. సెప్టెంబర్ 4న, జిల్లా కేంద్రాల వద్ద కలెక్టర్ కార్యాలయం ఎదుట మాలలు గిరిజన ఆదివాసి వివిధ సంఘాల మద్దతుతో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.వర్గీకరణ వ్యతిరేకంగా సుప్రీమిచ్చిన తీర్పుకు రోజు రోజుకు దేశ వ్యాప్తంగా మాలలు మద్దతు పెరుగుతుందని, దానికి నిదర్శనం సుప్రీం కోర్టులో కౌంటర్ల పెరుగుదల నిదర్శనం అని అన్నారు. ఆగస్టు 30న భద్రాచలం మండల కేంద్రం అంబేద్కర్ సెంటర్ లో ఎస్సీ వర్గీకరణ రద్దు చేయాలంటూ చేపట్టిన రిలే నిరాహార దీక్షలకు జేఏసీ, సీనియర్ మాలమహానాడు నాయకులు డేగల నరసింహారావు ఆదివాసి సంఘ పరిషత్ వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు సోంది వీరయ్య సంఘీభావం తెలిపి నిమ్మరసం ఇచ్చి దీక్షను విరమింపజేశారు.ఈ కార్యక్రమంలో వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి మండలాల ఇంచార్జ్, డేగల వంశీ, డేగల శివయ్య, పుట్టి రవి, డేగల సతీష్, నక్క వెంకటేశ్వర్లు, సరేళ్ళ వెంకటేష్, వరపర్ల శ్రీను , నక్క సందీప్, పళ్లంటి వెంకట్ ,డేగల రాఘవులు, డేగల పద్మారావు, అల్లాడి సంతోష్, డేగల వెంకటేశ్వర్లు, కార్తీక్, మాచర్ల సురేష్, వరపర్ల సురేష్, రాజేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# వరదకు కొట్టుకుపోయిన పశువులు



**బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్)-** మండలపరిధిలోని కృష్ణసాగర్ గ్రామపంచాయతీలో గల ఊర్ల దోసపాడు గ్రామంలో గత రెండు రోజులు కురుస్తున్న భారీ వర్షాలకు గ్రామంలో కట్టేసి ఉన్న సుమారు 30 పశువులు వరద బీభత్సానికి కొట్టుకుపోయాయి. గ్రామానికి దగ్గరలో ప్రవహిస్తున్న పాలవాగు వరద పొంగిపొరడంతో పక్కనే కట్టేసి ఉన్న ఊర్లదోసపాడు గ్రామానికి చెందిన రైతుల పశువులు చనిపోయాయని గ్రామస్తులు తెలిపారు. గ్రామంలోని గుండె సన్నయ్యకు చెందిన 11 పశువులు, రవ్వ జోగయ్యకి చెందిన 6 పశువులు, సురేష్ కు చెందిన 3, కోటేశ్వరావుకు చెందిన 2, కోశయ్యకు చెందిన 4, ముసుకి నందయ్యకు చెందిన 6, దేవయ్యకూ చెందిన 4, మంగమ్మకు చెందిన 2 పశువులు చనిపోయాయని తెలిపారు. విషయం తెలుసుకున్న తహశీల్దార్ ముజాహిద్,ఎంపీడీవో జమలారెడ్డి తమ సిబ్బందితో కలిసి ఘటన స్థలానికి చేరుకోవటానికి రహదారి సక్రమంగా లేకపోవడంతో ట్రాక్టర్ పై వెళ్లి విచారణ చేపట్టారు. పశువుల యజమానులు ఎంతమంది నష్టపోయారో తెలుసుకొని విచారణ చేసారు. నివేదికను పైఅధికారులకు తెలియజేస్తామని చెప్పారు.

# డీసీఎం ఢీకొని మహిళ మృతి






**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్) -** డీసీఎం బొలెరో వాహనం ఢీకొని మహిళ మృతి చెందిన సంఘటన మండలంలోని ముత్యాలం పాడు క్రాస్ రోడ్ సమీపంలో ఆదివారం జరిగింది. స్థానికులు, ఎస్సై తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. భూక్యా రజిత (పద్మ) (28) భర్త హనుమంతు వీరి సొంత ఊరు జూలూరుపాడు వెళ్లి తిరిగి హనుమతండ వస్తున్న క్రమంలో ముత్యాలంపాడు క్రాస్ రోడ్‌లో బస్సు దిగి నిలబడి ఉంది. దీంతో అతివేగంగా వచ్చిన బొలెరో డిసిఎం వ్యాన్ అక్కడ నిలబడి ఉన్న భూక్య రజితను ఢీకొంది. రజిత అక్కడికక్కడే మృతి చెందినట్లు తెలిపారు. మృతురాలికి భర్త హనుమంతు తో పాటు ఒక పాప, బాబు ఉన్నారు. రజిత తల్లిదండ్రుల ఊరు హనుమతుండలో గత ఆరు నెలల కిందట వచ్చి స్థిరపడ్డారు. టేకులపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఎదుర్లవాగును పరిశీలించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్





**చంద్రుగొండ, సూర్య (మేజర్ న్యూస్)-** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎదుళ్ళ వాగు ఉధృతంగా పొంగి ప్రవహించడంతో సీతాయిగూడెం, చంద్రుగొండ, గ్రామాల మధ్య రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. వరద ఉధృతిని ఆదివారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్ పరిశీలించారు. ముందుగా చంద్రుగొండ గ్రామ శివారులో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ ఇండ్లను ఆయన పరిశీలించారు. అక్కడి నుంచి నేరుగా సీతాయిగూడెం వాగు వద్దకు వెళ్లి వాగు ఉధృతిని పరిశీలించారు. ఈ సందర్భంగా పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. వాగులు తగ్గే వరకు గ్రామస్తులను వాహనదారులు వాగులు దాటే ప్రయత్నం చేయకుండా బందోబస్తు నిర్వహించాలన్నారు. అలాగే డబల్ బెడ్ రూమ్ ల వద్ద వరద ఉధృతి పెరిగి ఇండ్లను చుట్టుముట్టితే వెంటనే వారిని పునరావాస కేంద్రాలకు తరలించాలని సూచించారు. అవసరమైతే వారికి కావాల్సిన వాహనాలను ముందే అందుబాటులో ఉంచుకోవాలన్నారు. అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి ప్రాణ ఆస్తి నష్టం వాటిల్లకుండా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డి.ఎస్.పి ఎస్కే అబ్దుల్ రెహమాన్, తహసిల్దార్ బి సంధ్యారాణి, ఎంపీడీవో బి అశోక్, సర్కిల్ ఇన్స్ స్పెక్టర్ ఎం ఇంద్రసేనారెడ్డి, సబ్ ఇన్స్ స్పెక్టర్ గంజి స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## నీటి ప్రవాహానికి దగ్గరలో ఉన్న ప్రజలు

**-ప్రభుత్వం ఏర్పాటు చేసిన పుర నివాస కేంద్రాల్లో చేరాలి**
**-గ్రామంలో నీట మునిగిన ప్రాంతాలను పరిశీలిస్తున్న**
**-జిల్లా కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య**





నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలోని నీటి ప్రవాహ ప్రాంతం ఏటికి ఆనుకొని ఉన్న సుర్ధపల్లి - రామచం ద్రపురం గ్రామాల్లోకి నీరు ప్రవేశించి ఇబ్బంది పడుతున్న ప్రజల పరిస్థితులను పరిశీలి ంచారు.ఆ ప్రాంతంలో ఉన్న ప్రజల ను అధికారులు సురక్షిత ప్రాం తమైన బోదులబండ లోని ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసిన పుర నివాస కేంద్రానికి తరలించారు.ఈ సందర్భంగా పురనివాస కేంద్రాన్ని సందర్శించిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షుడు బొడ్డు బొందయ్య మాట్లాడుతూ...పునరావస కేద్రం లోని అధికారులతో మాట్లాడారు.అధికారులు ఏర్పాటు చేసిన కార్యక్రమాన్ని బట్టి సంతోషి ంచారు.అన్ని విధాలుగా ప్రజలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. అధికారులు చెప్పిన సూచనలు పాటించేవారిగా ప్రజలు ఉండాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీసీ సెల్ నాయకుడు గుడిబోయిన వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు రెడ్డిమళ్ళ బాబు రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల యువజన నాయకుడు కుక్కల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంలో 'రామ' సహాయక చర్యలు..!

**- ఉదయం నుంచి సాయంత్రం వరకు వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన ఎంపీ**
**- పరిస్థితిని సీఎం రేవంత్ రెడ్డికి ఫోన్ ద్వారా వివరించిన ఆర్ ఆర్ ఆర్**






ఖమ్మం :సూర్య మేజర్ న్యూస్ ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు ప్రజలు పడుతున్న ఇబ్బందులను పరిశీలించి వాటిని పరిష్కారించేందుకు ఖమ్మం ఎంపీ రామసహాయం నరేష్ రెడ్డి స్వయంగా ఖమ్మం, పాలేరు నియోజకవర్గాల్లో పర్యటించారు. ఉదయం ఎనిమిది గంటల నుంచి సాయంత్రం వరకు ఆయా ప్రాంతాల్లో పర్యటిస్తూ పరిస్థితిని సమీక్షించారు. సీఎం రేవంత్ రెడ్డికి ఫోన్ ద్వారా ఈ రెండు నియోజకవర్గాల్లో నెలకొన్న పరిస్థితిని వివరించారు. అదేవిధంగా ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల కలెక్టర్లతో ఫోన్ లో మాట్లాడి వరద ప్రభావిత ప్రాంతాల్లో తీసుకుంటున్న చర్యల గురించి ఆరా తీశారు. సహాయ బృందాలను రప్పించి వరదలకు ఇండ్లలో, రహదారుల పై చిక్కుకున్న వారిని కాపాడాలని సూచించారు. ఖమ్మంలోని పెద్దకూరగాయల మార్కెట్, జూబ్లీక్లబ్, కాల్వొడ్డుతో పాటు పాలేరులోని కరుణగిరి, జలగం నగర్, నాయుడుపేట, రాజీవ్ గృహకల్ప, పోలేపల్లి తదితర గ్రామాల్లో ఎంపీ పర్యటించారు. ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు చూసి చలించిపోయారు. వీలైనంత త్వరగా వర్షాల వల్ల ప్రజలు ఎదుర్కొంటున్న అన్ని సమస్యలకు పరిష్కారం చూపేందుకు యంత్రాంగం కృషి చేస్తుందని ఎంపీ రఘురాం రెడ్డి తెలిపారు.

## వరదల్లో చిక్కుకున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలి

**-బాధితులను పరమార్శిస్తున్న బిజెపి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ**




**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**

ఖమ్మం జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా అనేక ప్రాంతాలు జలమయమయ్యాయని అనేకమంది ప్రజలు వరద నీటిలో చిక్కుకుపోయారని భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి శ్రీ బండి సంజయ్ కుమార్ దృష్టికి బిజెపి జాతీయ నాయకులు శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్ళటం జరిగింది.ఈ నేపథ్యంలో ఖమ్మం జిల్లాలో అకాల వర్షాల విషయమై వెంటనే స్పందించిన కేంద్ర హోమ్ శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలో వరదల విషయమై కేంద్ర హోంశాఖ మంత్రివర్యులు అమీషా దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగింది, ఇదే విషయమై కేంద్ర హోం శాఖ సహాయం మంత్రి,బండి సంజయ్ కుమార్ తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కి ఫోన్ చేసి ఖమ్మం జిల్లా వరదల విషయమై చర్చించి ఈ విషయాన్ని కేంద్ర హోం మంత్రి అమీషా దృష్టికి తీసుకొని వెళ్లడం జరిగిందని తెలిపారు .ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలను 9 బృందాలను అస్సాం, చెన్నై, వైజాగ్ నుండి తెలంగాణ రాష్ట్రానికి వెంటనే పంపించడం జరుగుతుందని తెలియజేశారు.ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గల్లా సత్యనారాయణ ఖమ్మం నగరంలోని పంపింగ్ బెల్ రోడ్ లో గల పెద్దమ్మతల్లి దేవాలయం వద్ద కొందరు వరదలో చిక్కుకొనగా ఈ విషయమై బిజెపి జాతీయ నాయకులు పొంగులేటి సుధాకర్ రెడ్డి దృష్టికి తీసుకొని వెళ్లగా వారు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తో మాట్లాడి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది, అదేవిధంగా కవి రాజు నగర్ లో పర్యటించి అక్కడ గత రాత్రి నుండి కరెంటు లేకపోవడంతో కవిరాజు నగర్ వాసులతో మాట్లాడి ధైర్యంగా ఉండాలని ఈ విషయమై అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు బిజెపి ఖమ్మం జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ తో కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కూడా రాజకీయాలకతీతంగా సేవా కార్యక్రమాల్లో విస్తృతంగా పాల్గొనాలని కోరడం జరిగిందిఈ కార్యక్రమంలో ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య, ఖమ్మం త్రీ టౌన్ ప్రధాన కార్యదర్శి అంకతి పాపారావు.

## వాన... సునామి

**-జలదిగ్బంధనంలో తిరుమలాయపాలెం మండలం..**
**-ఎన్డీఆర్ఎఫ్ బృందాలతో కలిసి, స్థానిక పోలీసులు 52 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలింపు.**
**-మహోగ్ర రూపం దాల్చిన,చెరువులు,వాగులు వంకలు.**
**-రాకాసి తండాలో సహాయక చర్యలను పరిశీలించిన జిల్లా కలెక్టర్.**
**-తాసిల్దార్ పీవీ రామకృష్ణ,స్థానిక ఎస్సై కూచిపూడి జగదీష్, ఎంపీడీవో**
**-సిలర్ సాహెబ్ సహాయక చర్యలకు ఏర్పాట్లు**

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

ఆకాశానికి చిల్లు పడిందా....ఆకాశగంగాకు ఆగ్రహం వచ్చిందా.. చినుకులుగా మొదలై.... జడివానగా మారి.... కుండపోతగా ఖమ్మం జిల్లాలో ముంచేసింది జనజీవనం అస్తవ్యస్తం చేసింది కేవలం 24 గంటల వ్యవధిలోనే పంట పొలాలన్నీ చెరువులుగా.... రోడ్లన్నీ ఏరులుగా... కాలనీలన్నీ మడుగులుగా మారిపోయాయి. ఓవైపు యీదులుగాదులు... మరోవైపు ఉరుములు మెరుపులతో భారీ శబ్దాలు.. ప్రకృతి ప్రకోపానికి జిల్లా చిగురుటాకుల వణికిపోయింది ఏ చెరువు ఏ గట్టు ఎప్పుడు తెగుతుందో... ఏ కాల్వకు ఎక్కడ గండిపడుతుందో నన్ను ఆందోళనలో డ్రైన్లు పొంగి ఇళ్లలో ఇళ్లను ముంచేశాయి చెత్తాచెదారంతో కాలనీలన్నీ అతలాకుతులమయ్యాయి జిల్లా యంత్రాంగం ప్రతి రెండు గంటలకు ఒకసారి వివరాలు సేకరించి పరిస్థితిని అంచనా వేసి చెరువులు కాలువలు వాగులుకు ప్రమాదాన్ని అంచనా వేసి అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టింది

**రాకపోకల బందు తీవ్ర అంతరాయం**

వర్ష బీభత్సం లో జనం రాకపోకలు తీవ్ర అంతరాయం ఏర్పడింది పలుమార్గాలలో వాగులు వృద్ధికి ప్రవహించడంతో ముందు జాగ్రత్త చర్యగా పోలీసులు రాకపోకలు నింపి వేశారు ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెం మండల పరిధిలోని బీరోలు,హస్నాబాద్-సుబ్లేడు చెరువు కట్టలు తెగిపోయాయి.వరద తాకిడికి కొక్కిరేణి-ఎర్రగడ్డ గ్రామాల మధ్య రహదారి తెగిపోయింది. బీరోలు చెరువు కట్ట తెగడంతో, బందంపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలోకి వరద చేరి,రెండు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచాయి.హస్నాబాద్-సుబ్లేడు గ్రామాల మధ్య ఉన్న ముత్యాలమ్మ కుంట చెరువు కట్ట తెగింది.మేడిదపల్లి చెరువు నిండి పొర్లండంతో పక్కనే ఉన్న ఎస్సీ కాలనీలోకి వరద నీరు చేరగా, కాలనీ



వాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. కాకరవాయి-సోలిపురం, కుడాలి వద్ద ఉన్న కోళ్లఫామ్ లోకి భారీగా వరద నీరు చేరగా, కోళ్లు మృత్యువాత పడ్డాయి.అజ్మీరతండా పరిధి,రాకాసి తండా సమీపాన ఉన్న ఆకేరుకు భారీగా వరద పోటెత్తడంతో, రాకాసి తండా జలమయమయ్యాయి,52మంది తండా వాసులు ఆకేరు వరదలో చిక్కుకున్నారు.ఎన్డీఆర్ఎఫ్ బృందాలు రక్షణ చర్యలు చేపట్టి,వరదల్లో చిక్కుకున్న భాదితులను క్షేమంగా సురక్షిత ప్రాంతాలకు తరలించారు.కాగా ఆకేరుకు పోటెత్తిన వరద గతంలో 1974 సంత్సరంలో వచ్చిందని, అప్పటినుంచి అలాంటి వరద చూడలేదని,మళ్ళీ ఇప్పుడు ఆకేరుకు అంతటి వరద చేరిందని స్థానికులు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్,పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఖమ్మం రూరల్ ఏసిపి తిరుపతి రెడ్డి తిరుమలాయపాలెం ఎస్సై కూచిపూడి జగదీష్ మండలంలో పర్యటించి,ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

**దంచి కొట్టిన వర్షం**

ఖమ్మం జిల్లా పై వరుణుడు పగపట్టాడా అన్నట్టుగా శుక్రవారం అర్ధరాత్రి నుంచి వర్షం పడుతూనే ఉంది శనివారం రోజంతా భారీగా కురిసింది అత్యవసరమైతేనే తప్ప జనం బయటకు రాలేదు ఖమ్మం జిల్లాలోని వర్షపు నీరు రోడ్లపై ప్రవహించింది అందులో చిక్కుపోయిన వాహనాలు ముందుకు కదలక యజమానులు ఇబ్బందులు పడ్డారు ఈదురుగాలు కారణంగా పలుచోట్ల చెట్లు కూలిపోయి విద్యుత్ సరఫరా అంతరాయం ఏర్పడింది ఒక్కరోజులో ఇంత వర్షాన్ని ఎప్పుడు చూడలేదని ప్రజలు ఆశ్చర్యాన్ని వ్యక్తం చేస్తున్నారు

**నిరంతరం పర్యవేక్షిస్తున్నాం**

తహసీల్దార్ పివి రామకృష్ణ, ఎంపీడీఓ షేక్ సిలార్ సాహెబ్,ఎస్సై కూచిపూడి జగదీష్, డిప్యూటీ తాసిల్దార్ నరసింహారావు సీనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్ స్పెషల్ ఆఫీసర్ ఉదయశ్రీ పంచాయతీ కార్యదర్శి అనూష, మాజీ జెడ్పిటిసి బెల్లం శ్రీనివాస్ మాజీ ఎంపీపీలు కొప్పుల అశోక్ బోడ మంగి లాల్ నాయక్ మండల కాంగ్రెస్ నాయకులు పోట్ల కిరణ్ అజ్మీర బాలాజీ నాయక్ వివో ఏ ల జిల్లా అధ్యక్షురాలు వేల్పుల సుశీల బి ఆర్ ఎస్ మండల పార్టీ అధ్యక్షులు భాష బోయిన వీరన్న ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# పోచవరం వద్ద రహదారిపై అలుగు ఉధృతిని పరిశీలిస్తున్న ఆర్డీవో రాజేంద్ర గౌడ్

- పొంగిన వాగులతో పొంచి ఉన్న ప్రమాదం
- క్షేత్రస్థాయిలో ఆర్డీవో రాజేంద్ర గౌడ్ పర్యవేక్షణ
- పలు రహదారులపై బారికేడ్ల ఏర్పాటు
- రెండు రోజులుగా నిలిచిన బస్సులో రాకపోకలు

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 1 :**

కల్లూరు రెవిన్యూ డివిజన్ పరిధిలో పలు మండలాల్లో వాగులు, వంకల వరద ఉధృతి కారణంగా ప్రమాదకరంగా మారిన ప్రదేశాల్లో బారికేడ్లను ఏర్పాటు చేసి రాకపోకలను నిలిపివేసినట్లు కల్లూరు డివిజనల్ అధికారి రాజేంద్ర గౌడ్ ఆదివారం విలేకరులకు తెలిపారు . డివిజన్ పరిధిలో ప్రధానంగా ఆరు మండలాల పరిధిలో గల పలు గ్రామాల మధ్య వాగు లు వరద ఉధృతి కారణంగా 14 ప్రదేశాలను ప్రమాదకరంగా గుర్తించి , వాటి పరిసరాలలో ఇరువైపులా బార్కెట్లను ఏర్పాటుచేసి రాకపోకలను నిలిపివేశారు . ఆ క్రమంలో కల్లూరు మండలంలో కల్లూరు టు పుల్లయ్య బంజరు గ్రామాల మధ్య వాగు వరద ఉధృతితో సదరు రహదారి పై కల్లూరు టు మధిర రహదారిపై పోచవరం వద్ద అలుగు తాళ్లూరు టు పోచవరం అలుగుల ఉధృతి చెన్నూరు టు పాయపూరు గ్రామాల మధ్య



అలుగు వరద ప్రభావంతో ప్రధాన రహదారి పై మండల స్థాయిలో తహసీల్దార్ ఎంపీడీవో ఎస్సై నీటిపారుదల శాఖ అధికారులను సమన్వ యం చేస్తూ , వారి ఆధ్వర్యంలో ప్రమాదకర ప్రదేశాల్లో ప్రజలు రాకుండా గస్తీ ఏర్పాటు కూడా చేశారు. మరో 24 గంటలు పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ప్రజలు తమ గృహాల నుంచి బయటకు రావద్దని ఆర్డిఓ సూచించారు. డివిజన్ పరిధిలో వేంసూర్లో నీటి ముంపుగా ఉన్న ప్రదేశం నుంచి 12 మందిని పునరావాస కేంద్రానికి తరలించమన్నారు . ఇతర మండలాల్లో కూడా పునరావస కేంద్రాలు సిద్ధం చేశామని తెలిపారు.మండల తహసీల్దార్ సాంబశివుడు ఎంపీడీవో చంద్రశేఖర్ ఎస్సై శాఖలు సందర్శించి ఎప్పటికప్పుడు పర్యవేక్షించారు.

# ఆగని వర్షం....జనజీవనం అతలాకుతలం

**-గ్రామాల దిగ్బంధం పునరావస కేంద్రాలకు తరలింపు**

**-సుర్దేపల్లి బ్రిడ్జి పై చిక్కుకున్న ఆరుగురు కార్మికులు**

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

గత రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాల కారణంగా మండలం లోని జన జీవనం అతలాకుతలమైంది. వేలాది ఎకరాల నీట మునిగాయి.రైతుల విద్యుత్ మోటార్లు నీటిలో కొట్టుకపోయాయి. చెరువులు, కుంటలు, వాగులు అలుగులు పడి పొంగిపొర్లుతున్నాయి. మండలం లోని సుర్దేపల్లి, రామచంద్రాపురం, కట్టుకాచారం,పైనంపల్లి గ్రామాలలో వందల కుటుంబాలను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. సుర్దేపల్లి బాధితులకు సొసైటీ గోడౌన్, రామచంద్రాపురం వారికి బోదులబండ హైస్కూల్, పైనంపల్లి లో హైస్కూల్ లో పునరావస కేంద్రాలను ఏర్పాటు చేశారు.మండలం లోని సుర్ధపల్లి సూర్యాపేట జిల్లా లోని అనంతగిరి మండలంలోని కిస్తాపురం గ్రామాల మధ్య ఉన్న వంతెనపై బిఎస్ఎన్ఎల్ కు చెందిన వైర్లు ఏర్పాటు చేసేందుకు చతిస్గాడ్ నుంచి ఆరుగురు కూలీలు వచ్చారు.గత రెండు రోజుల నుంచి అక్కడే పనులు చేస్తున్నారు. కాదా బుజ్జి కి రెండు వైపులా ఉన్న గ్రామాలు నీట మునిగి ఉండడంతో చేసేది లేక బ్రిడ్జిపైనే లారీలో ఉన్నారు. వంతెనను తాకేందుకు పదిహేను అడుగులు ఎత్తు ఉండటం వలన వారికి ఎలాంటి ప్రమాదం లేదని అధికారులు పేర్కొన్నారు. మండలంలోని పలు గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.సుర్దేపల్లి గ్రామం వారు కలిసే వీలు లేకుండా వాగు పొంగడంతో రాకపోకలు నిలిచాయి.పైనంపల్లి వద్ద జాతీయ రహదారి పనులు చేసే ఇరువురు కూలీలను స్థానికులు కాపాడారు. మండలంలో వరద ప్రాంతాలను అదుపు కలెక్టర్ సన్యాసయ్య,ఎంపీడీవో









ఎర్రయ్య,ఎస్ఐ.పి.సంతోష్లు పర్యటించి బాధితు లకు అండగా నిలిచారు. సాగర్ కెనాల్ ప్రమాదకరంగా ఉండడంతో కాలువ పరిసర ప్రాంతాల గ్రామాలకు చెందిన ప్రజలను అధికారులు అప్రమత్తం చేశారు. మొత్తం మీద మండల ప్రజానీకం భయం గుప్పెట్లో ఉన్నారు.

# కలానికి సంకెళ్ళు

**-కత్తి మీద సాములా మారిన "జర్నలిజం"**

**-తప్పుని తప్పు అంటే తప్పుడు కేసులు**

**-ఖద్దర్ మాయల ముందు చిన్నపోతున్న కలం**

**వైరా. తల్లాడ. సూర్య మేజర్ న్యూస్:-**

జర్నలిస్ట్ అంటే కలం పట్టిన సైనికుడు.అక్షరాలని తూటాలుగా చేసి ఎంతోమంది అక్రమార్కుల ఆగడాలను అంతం చేసే వేటగాడు.వాళ్ళ రాతలు రక్తం చూడనీ కత్తి లాంటివి.నేలను చదును చేసే నాగలి వంటివి.వాళ్ళు రాసే ప్రతి అక్షరం వాస్తవానికి దర్పణం. సూర్యోదయం కంటే ముందే మేల్కొని ఊరూరు తిరుగుతూ సమాచారాన్ని సేకరించి దాన్ని వార్తలా రూపుదిద్ది గల్లి వార్తలు ఢిల్లీకి, ఢిల్లీ వార్తలు గల్లీకి చచ్చిన పర్మినెంట్ లేని కొలువును బాధ్యతగా భావించి చేసే వృత్తిలో ఎదురయ్యే సత్కారాలు చిట్కాలను సమానంగా స్వీకరిస్తూ బ్రతుకు పోరులు ప్రతినిత్యం పరువు కోసం పాకులాడుతూ చావలేక, బ్రతకలేక కలమ్మను మాత్రమే నమ్ముకుని బ్రతుకు బండిని నడుపుతూ ముందుకు సాగే వాడే జర్నలిస్ట్. వ్యవస్థలో వ్యక్తుల,సంస్థల వైఫల్యాలను, ప్రజాస్వామ్యం పట్ల బలమైన,సామాజిక బాధ్యతతో కూడి వాస్తవికతను వీలైనంత స్పష్టంగా,కచ్చితంగా ప్రజా ప్రయోజనాలకు సంబంధించిన సమస్యలను అనునిత్యం అన్వేషిస్తూ... నిర్ణయ అధికారాలకు జవాబుదారీగా ఉంచడమే జర్నలిజం. తమ జీవితాలను సైతం ఫణంగా పెడుతూ ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ జీవనం సాగిస్తున్న జర్నలిస్ట్ జీవితాలు నేడు ఖద్దర్,పోలీసుల నడుమ నలిగి జీవశ్చవంలా మారాయి. నిజాన్ని నిర్భయంగా రాయండి అంటున్న మంత్రుల మాటలు స్టేజిల కే పరిమితమవుతున్నాయి. ప్రస్తుత పరిస్థితుల్లో జర్నలిజం అంటే కత్తి మీద సాములా మారింది.ఏ ఒక్క జర్నలిస్ట్ అయినా ధైర్యం చేసి అవినీతి అక్రమార్కుల ఆగడాలను అడ్డుకోవటానికి తన వంతు బాధ్యతగా వార్తలు రాస్తే, చేయకూడని నేరం ఏదో చేసినట్టు తిరిగి తప్పుడు కేసులు,దాడులు చేస్తున్నారు. ఇది ఎక్కడి న్యాయం అంటూ పోలీసులను ఆశ్రయించిన ఖద్దర్ నాయకుల మాయమాటలకు ఉన్న విలువ సాక్షదారాలతో కలం రాసే రాతలకు గాని,వీడియోలు గాని లేని పరిస్థితి రాష్ట్రంలో నెలకొంది.కొన్ని సంద ర్భాలలో జర్నలిస్టులు ఏదైనా అవినీతి, అక్రమాలను వెలికి తీసే క్రమంలో లా అండ్ ఆర్డర్ సమస్యలు తలెత్తకుండా వార్తను ప్రచురిం చేవారు.వార్త ప్రచురితమైన తర్వాత దాన్ని పూర్తిస్థాయిలో చేదించ డానికి అధికారులు ప్రయత్నించేవారు. కానీ ప్రస్తుత పరిస్థితుల్లో అధికారుల తీరు ఎలా ఉందంటే తప్పు చేస్తే చేశాడు, మీరు వార్త ఎం దుకు రాశారు. కోఆర్డినేషన్ ఏ విధంగా అర్థం చేసుకోవచ్చు. ఒకవైపు ప్రభుత్వ పెద్దలు మీరు ఎవరికి భయపడవద్దు నిజాలు నిర్భయంగా రాయండి అంటారు.మరోవైపు అదే ప్రభుత్వాలు పనిచేసే అధికారులు మాత్రం అక్రమార్కుడు ఆగడాల గురించి వార్తలు రాసి సమస్యలు తెచ్చుకోవడం అవసరమా అని ఎదురు ప్రశ్నిస్తారు. ఎవరైనా ధైర్యం చేసి అవినీతి పరుల ఆగడాల గురించి వార్తలు ప్రచురిస్తే తిరిగి తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారు. ఇలా ఖద్దర్,కాకి ల మచ్చులు కలం చిన్న పోతుంది. ప్రస్తుత ప్రభుత్వ పెద్దలైన ఈ విషయాన్ని గమనించి వ్యవస్థలో అవినీతి అక్రమాలను వెలికి తీసే క్రమంలో కూడా స్వేచ్ఛ తో పాటు రక్షణ కల్పించాలని డిమాండ్ చేస్తున్నారు.

# ఇటుక రాయి చెరువు కట్టపై గండి వరద నీరు పారుతున్న దృశ్యం

- గండి పడిన ప్రదేశంలో నీటిపారుదల శాఖ అధికారులు పర్యవేక్షిస్తున్న దృశ్యం
- గండి యుద్ధ ప్రాతిపదికన గండి పూడ్చివేత చర్యలు

**కల్లూరు సూర్య మేజర్ న్యూస్ సెప్టెంబర్ 1 :**

కల్లూరు మేజర్ గ్రామపంచాయతీ పరిధిలోగల ఇటుక రాయి చెరువుకు భారీ వర్షంతో వరద నీరు చేరి ఆదివారం ఉదయం చెరువు కట్టపై గండి పడింది .దీంతో చెరువులో నీరు బయటకు వెళ్లకుండా అధికార యంత్రాంగం అప్రమత్తమై గండి పూడ్చివేతకు హుటా హుటిన తాత్కాలిక చర్యలు చేపట్టారు. ఈ చెరువు నీటి సామర్థ్యానికి మించి వరద నీరు ఎగువ నుంచి రావడంతో చెరువు కట్టపై ప్రధాన తూము వద్ద 10 మీటర్లకు పైగా పొడవున 3 మీటర్లు లోతుల్లో కట్టకు గండి పడింది. దీంతో చెరువు కట్టను రక్షించే క్రమంలో జలవణరుల శాఖ అధికారులు దగ్గర ఉండి జెసిబి సహాయంతో తాత్కాలిక పూడ్చివేత చర్యలు చేపట్టారు.



కల్లూరు డివిజన్ ఈ ఈ లక్ష్మీనారాయణ, డిఈ రత్నాకర్, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి ఎస్ కె తురాబ్ అలీ



దగ్గర ఉండి యుద్ధ ప్రాతిపదికన పనులు చేయించారు. వరద నీటి ప్రవాహం తగ్గిన తర్వాత శాశ్వతంగా కట్టపై గండి పూడ్చివేత చర్యలు చేపడతామని అధికారులు తెలిపారు. ఈ ప్రదేశాన్ని కల్లూరు ఆర్డీవో రాజేంద్ర గౌడ్ తహసీల్దార్ పులి సాంబశివుడు, ఎస్సై షాకీర్ సందర్శించి గండిని పరిశీలించారు.

# భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండండి

### -భారీ వర్షాల కారణంగా స్కూల్ పిల్లలు వృద్దులు మహిళలు అత్యవసర పరిస్థితుల్లో తప్ప బయటకు రావద్దని కోరారు

### -ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు MLC తాతా మధు



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
గత రెండు రోజుల నుండి ఎడతెరప లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు ఖమ్మం జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు MLC తాతా మధు గారు. ఆదివారం ఓ ప్రకటనలో కోరారు. వర్షాలకు వాగులు వంకలు చెరువులు నిండి పలు గ్రామాలకు చెరువుల నుండి వాగుల ద్వారా భారీగా నీరు వచ్చే ప్రమాదం ఉన్నదని, చెరువులు కల్వర్టు (బ్రిడ్జి)ల వద్ద అప్రమత్తంగా ఉండాలని, లోతట్టు ప్రాంత ప్రజలు మరియు పురాతనమైన శిధిలమైన భవనాలలో నివసించే వారు సురక్షితమైన ప్రాంతాలకు వెళ్లాలని కోరారు. విద్యుత్ స్తంభాలు ట్రాన్స్ఫార్మర్లు పట్ల రైతులు ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్ర త్తగా ఉండాలని కోరారు. గ్రామాలలో వర్షాల వల్ల ఎక్కడైనా ఏమైనా అనుకొని ప్రమాదాలు జరిగే ప్రమాదం ఉంటే వెంటనే 100 నెంబర్ కు ఫోన్ చేసి స్థానిక పోలీస్, రెవెన్యూ ,విద్యుత్ అధికారులకు, మండల పాలన అధికారులకు, కార్యద ర్శులకు గ్రామపంచాయతీ సిబ్బందికి తెలియజేయగలరు.

## భారీ వర్షాల నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన మంత్రి తుమ్మల





**సూర్య మేజర్ న్యూస్ :-**
ఎప్పటికప్పుడు పరిస్థితులని సమీక్షిస్తున్న మంత్రి ప్రజలను అప్రమ త్తంగా వుండాల్సిందిగా సూచన.ప్రభుత్వ అధికారుల సూచనలు పాటి ంచవల్సిందిగా వరద ప్రభావిత ప్రాంతాల ప్రజలకు విజ్ఞప్తిఅవసరమైన చోట పునరావాస కేంద్రాల ఏర్పాటు చేసి భోజన మరియు వసతి సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిందిగా ఆదేశాలు ప్రాణనష్టం లేకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు.ఎటువంటి విపత్కర పరిస్తితులు యైన ఎదుర్కోవడానికి అవసరమైన యంత్రాలను, సామగ్రిని మరియు సిబ్బందిని అందుబాటులో ఉంచుకోవాలని సూచన

## మంత్రి పొంగులేటి ఆదేశాలతో రంగంలోకి ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది



**ఖమ్మం, సూర్య ప్రతినిధి**
తిరుమలాయపాలెం మండలం లోని రాకాసి తండా వాసులను రక్షించేందుకు రాక ఎమ్మార్వో పీవీ రామకృష్ణ ఆధ్వర్యంలో సహాయక చర్యలు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్ అవసరమైతే హెలికాప్టర్ ను రంగంలోకి దించేందుకు చర్యలు చేపట్టాలని అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశాలు నియోజ కవర్గంలోని మిగిలిన మండలాల్లోని గ్రామాల్లో నెలకొన్న పరిస్థితుల పై ఆరా తీస్తున్న పొంగులేటి ప్రజలకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచన.



రాజీవ్ గృహకల్పలో కొనసాగుతున్న సహాయక చర్యలు



రెండు పడవల సహాయంతో బాధితులను రక్షిస్తున్న రెస్క్యూ టీం



పరిస్థితిని దగ్గర ఉండి సమీక్షిస్తున్న మంత్రి పొంగులేటి



## భారీ వర్షంతో దెబ్బతిన్న రోడ్లు

### -కొక్కిరేణి, ఎర్రగడ్డ మధ్య రాకపోకలు బంద్

### -తొందరగా మరమ్మతు చేయాలని మండల ప్రజల విజ్ఞప్తి



**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**
భారీ వర్షాలతో తిరుమలాయపాలెం మండల పరిధిలో అనేకచోట్ల రోడ్లు దెబ్బతిన్నాయి. పలుచోట్ల కల్వర్టులు కొట్టుకుపోయాయి.ఖమ్మం జిల్లాలోని తిరుమలాయపాలెం మండలం పరిధిలోని కొక్కిరేణి నుండి ఎర్రగడ్డ రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి పంటలకు భారీ నష్టం జరిగింది. ప్రభుత్వం స్పందించి రోడ్లకు మరమ్మతు చేయాలని, దెబ్బతిన్న పంటలకు నష్ట పరిహారం చెల్లించాలని మండలంలోని ప్రజలు కోరుతున్నారు

## పునరావాస కేంద్రాన్నిసందర్శించిన వైరాఎమ్మెల్యే శ్రీమాలోత్ రాందాస్ నాయక్





**వైరా.సూర్యమేజర్ న్యూస్::-**
వైరా మున్సిపాలిటీ పరిధిలో పలు వార్డుల ముంపుకు గురైన ప్రజలను స్థానిక ప్రభుత్వ పాఠశాలలో పునరావస్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి వారిని అక్కడ ఉంచటం జరిగింది. అక్కడికి చేరుకొని ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ వారిని పరామర్శించి వారికి ధైర్యాన్ని ఇచ్చి సంబంధిత అధికారులను వారికి నిత్యం అందుబాటులో ఉండాలని ఆదేశించినారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఏదునూరి సీతారాములు, కట్ల రంగారావు, వైరా నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పమ్మి అశోక్, కౌన్సిలర్ సూర్యదేవర శ్రీధర్, మట్టురి కృష్ణారావు, యూత్ నాయకులు కొప్పురావూరి శబరినాథ్, పనితి శ్రీను, కన్నెగంటి చిన్న హుస్సేన్, అధికారులు మున్సిపల్ చైర్మన్ వేణు, తాసిల్దార్ శ్రీనివాసరావు, వైరా ఎస్సై వంశి కృష్ణ భాగ్యరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు ప్రకటన



**సూర్యమేజర్ న్యూస్::-**
భారీ వానలు,వరదలతో అతలాకుతలమైన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాలలో తక్షణమే సహాయక చర్యలు చేపట్టి ప్రజల్ని ఆదుకోవాలని బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్ వద్దిరాజు రవిచంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మున్నేరు నది పోటెత్తడంతో కనీవినీ ఎరుగని వరదల వల్ల ఐదుగురు మృత్యువాత పడడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తంచేశారు.ఖమ్మం నగరంలో వందలాది ఇండ్లు ముంపునకు గురై వేలాది మంది నిరాశ్రయులయ్యారని, వరదల్లో చిక్కుకుని ప్రాణాలు అరిచేతుల్లో పెట్టుకుని బిక్కుబిక్కుమంటున్న తొమ్మిది మందిని వెంటనే ఆదుకోవాల్సిందిగా ఢిల్లీలోని రక్షణ శాఖ అధికారులను ఎంపీ రవిచంద్ర కోరారు.ఇందుకు సానుకూలంగా స్పందించిన రక్షణ శాఖ అ విశాఖపట్నంలోని సంబంధిత అధికారులకు తగు ఆదేశాలిచ్చారు.ఈ మేరకు నౌకాదళ హెలికాప్టర్లు రంగంలోకి దిగి సహాయక చర్యలు ముమ్మరం చేయనున్నట్లు సమాచారం.నిరాశ్రయులైన వారికి వెంటనే సెల్టర్లు ఏర్పాటు చేయాలని, సురక్షితమైన తాగు నీరు, ఆహారం అందించాలని,అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎంపీ వద్దిరాజు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అదేవిధంగా దెబ్బతిన్న రైల్వే ట్రాక్,రోడ్ల మరమ్మతులు వెంటనే చేపట్టి రవాణా వ్యవస్థ ను పునరుద్ధరించాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఎంపీ రవిచంద్ర కోరారు.

# మట్టి ప్రతిమలనే వాడాలి గ్రీన్ ఎర్త్ సొసైటీ

### కలెక్టరేట్ ఏవో గన్యానాయక్, శ్యామల గోపాలం ఎడ్యుకేషన్ ఫౌండేషన్ చైర్మన్

### ఉచిత వినాయక మట్టి ప్రతిమల పంపిణీ కరపత్రాలను ఆవిష్కరణ



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఎంతో భక్తి శ్రద్ధలతో నిర్వహించే వినాయక చవితి మట్టి ప్రతిమలను వాడాలని జిల్లా కలెక్టరేట్ అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ బి.గన్యా నాయక్, శ్యామల గోపాలన్ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ చైర్మన్ ఎన్ సురేష్ రెడ్డి పిలుపునిచ్చారు.ఆదివారం కేవస్పి రోడ్డులోనే ఏడిఎంఎస్ అక్షయ మోటార్స్ ఈ బైక్ షోరూంలో గ్రీనర్ సొసైటీ రమేష్‌రాథోడ్ ఆధ్వర్యంలో ఉచిత వినాయక మట్టి ప్రతిమల కరపత్రాలను వారు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ గ్రీనర్ సొసైటీ సామాజిక బాధ్యతగా చేస్తున్న కార్యక్రమాన్ని అభినందించారు. 2012 నుండి ఈ కార్యక్రమాన్ని కొనసాగించడం గొప్ప విషయమని కొనియాడారు.హా కాలుష్య ఉదారాలను తగ్గించే జల వనరులను కాపాడుకోవాలని పేర్కొన్నారు. హాస్టర్ ఆఫ్ ప్యారిస్ విగ్రహాల వల్ల పర్యావరణానికి పెను ముప్పు వాటిల్లే అవకాశం ఉందని రమేష్ రాథోడ్ పేర్కొన్నారు. కార్యక్రమంలోహావికాస తరంగిణి ఆధ్యాత్మిక సంస్థ నిర్వాహకురాలు రోజా, తేజ ,మోహన్, బి సురేష్, తేజావత్ వెంకట్, చిరంజీవి, కిరణ్ దాసరి, తదితరులు పాల్గొన్నారు.

# అనారోగ్యంతో చికిత్స పొందుతున్న సిద్దేశ్వరరావు కుటుంబానికి అండగా నిలిచిన మాజీ జెడ్పిటిసి పైడి





**దమ్మపేట, సూర్య(మేజర్‌న్యూస్) –** మండల కేంద్రంలోని మల్లారం కాలనీవాసి సిద్దేశ్వర రావు అనే యువకుడు కాలేయ సంబంధిత, బ్రెయిన్ వ్యాధితో హైదరాబాదులోని వెల్నెస్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు.ఈ విషయాన్ని మండల సీనియర్ రాజకీయ పార్టీ నాయకులు, సోషల్ మీడియా మధ్యమాలలో మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు తెలుసుకొని వెల్నెస్ హాస్పటల్ డాక్టర్స్‌తో చేరవాణిలో మాట్లాడి సిద్దేశ్వర రావు ఆరోగ్య సమాచారాన్ని అడిగి తెలుసుకున్నారు. అతి పేదవాడైనా సిద్దు కుటుంబానికి అండగా నిలిచి ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం అందించాలని హాస్పిటల్ వైద్యులను కోరారు.ఆరోగ్యశ్రీలో సిద్దుకు సంబంధించిన వ్యాధులకు ఆరోగ్యశ్రీలో లేనప్పటికీ తక్కువ ఖర్చులో వైద్యాన్ని అందించాలని సీనియర్ నాయకుడు, మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు కోరారు. పేదరికంలో జీవనం సాగిస్తున్న సిద్దేశ్వరావు చికిత్స కొరకు ప్రతి ఒక్కరూ ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని ఆయన కోరారు.

# రాష్ట్రంలో భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా వుండాలి



### రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డిసిఎంఎస్ చైర్మన్ కొత్వాల

**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిసిఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అత్యవసరమైతేనే బయటకి రావాలని, త్వరితగతిన పనులు పూర్తి చేసుకొని ఇంటికి చేరుకోవాలన్నారు. తమ ఇంటి పరిసరాల్లో వున్నా విద్యుత్ స్థంబాలను తాకకూడదన్నారు. వరదలు సంభవిస్తే కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సహాయక చర్యల్లో పాల్గొని, ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. తమ ఇబ్బందులను వెంటనే అధికారులకు తెలియజేసి తగు సహాయం పొందాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కొత్వాల కోరారు.

# నేడు ప్రజావాణి




**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్‌న్యూస్) –** ఈనెల 2 వ తేదీ సోమవారం కలెక్టరేట్‌లో నిర్వహించనున్న ప్రజావాణి కార్యక్రమానికి అన్ని శాఖల జిల్లా అధికారులు సకాలంలో హాజరుకావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి . పాటిల్ తెలిపారు. ప్రజలు వారి వారి సమస్యలకు సంబంధించిన అంశాలపై లిఖితపూర్వకంగా ఫిర్యాదును అందజేయాలని చెప్పారు. ఉదయం 10.30 గంటలకు ప్రజావాణి ప్రారంభమవుతుందని కలెక్టర్ పేర్కొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మాదిగలకు తీవ్ర అన్యాయం చేసిన కాంగ్రెస్ పార్టీ

### మాదిగలకు నామినేటెడ్ పదవులు ఇచ్చి న్యాయం చేయాలి

### ముఖ్యమంత్రిని కోరిన మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు. జోగారావు



**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్‌న్యూస్)–** ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మాదిగలకు తీవ్ర కాంగ్రెస్ పార్టీ అన్యాయం చేసిందని మాదిగ జే.ఏ.సి. రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు. జోగారావు పేర్కొన్నారు. ఆదివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలో విలేకర్లతో ఇష్టా, గోష్టిలో జోగారావు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న రెండు అసెంబ్లీ స్థానాలలో ఒక్క సీటు కూడా మాదిగ సామాజిక వర్గానికి ఇవ్వకుండా మాదిగలను కాంగ్రెస్ పార్టీ తీవ్ర అన్యాయం చేసిందని ఆవేదన వ్యక్తం చేసారు. సత్తుపల్లి నియోజకవర్గం నుంచి మాదిగ సామాజిక వర్గం నుంచి రెండు సార్లు పోటీ చేసిన, తెలంగాణ రాష్ట్ర సాధన విద్యార్థి ఉద్యమ జే.ఏ.సి.చైర్మన్, మాజీ యస్.సి. కార్పొరేషన్ చైర్మన్ డా. పిడమర్తి.రవి, ఖమ్మం వేదికగా రాహుల్ గాంధీ సమక్షంలో పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తో పాటు కాంగ్రెస్ పార్టీలో చేరిన విషయం తెలిసిందే. సామాజిక న్యాయం అన్న కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఉన్న రెండు యస్.సి.రిజర్వేడ్ స్థానల లో మాదిగలకు ఒక్కరికి కూడా సీటు ఇవ్వకుండా ఒకే సామాజిక వర్గానికి కాంగ్రెస్ పార్టీ టికెట్లు ఇచ్చి, మాదిగలకు కాంగ్రెస్ పార్టీ తీవ్రమైన అన్యాయం చేసిందన్నారు.సామాజిక న్యాయంగురించి మాట్లాడే కాంగ్రెస్ పార్టీ, అన్యాయం జరిగిన ఖమ్మం జిల్లా మాదిగలకు నామినేటెడ్ పదవులు ఇచ్చి న్యాయం చేయాలని ఖమ్మం జిల్లా మంత్రులను, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఈ సందర్భంగా కోరారు.

# కళాకారుడు భాషకు గద్దర్ సంస్మరణ సభలో సన్మానం




**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణం ఇందిరానగర్ కాలనీకి చెందిన ఎస్కే భాషా కి గద్దర్ అవార్డ్ 2024హాత్రూరు లో గిద్దె గళం అధినేత రామనర్సయ్య చేతుల మీదుగా షీల్డ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ ఖాసీం గద్దర్ గాన కోకిల వెన్నెల, పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, వరంగల్ శ్రీనివాస్, పసునూరి రవీందర్, పృథ్వీ రాజ్, ఏపూరి సోమన్న, దయా నర్సింగ్,హా ప్రపంచ గాయకుడు గర్దన, ప్రముఖ కవులు, కళాకారులు పాల్గొన్నారు.

# గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించిన భక్తులు





**జూలూరుపాడు, సూర్య (మేజర్ న్యూస్)–** శ్రావణమాసం చివరి ఆదివారం కావడంతో మండలంలోని గ్రామాల్లో భక్తులు గ్రామ దేవతలకు మొక్కులు చెల్లించుకున్నారు. గుండెపుడి గ్రామంలో గ్రామ దేవత శ్రీ ముత్యాలమ్మ తల్లి కి, గ్రామ నాభిశిల (బొడ్రాయి)కు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్ని పూజలు చేసి బోనాలు సమర్పించారు. శ్రీ భక్తాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేసారు. కరివారిగూడెం గ్రామంలో శ్రావణ మాసం సందర్భంగా ముత్యాలమ్మ తల్లి బోనం సమర్పించి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మొద్దులగూడెం గ్రామంలో గ్రామస్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో గ్రామ దేవత ముత్యాలమ్మ తల్లిని మనసారా కొలుచుకుని నైవేద్యాలు సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.

# భారీ వర్షాలతో అతలాకుతలం అవుతున్న ఏజెన్సీ భద్రాద్రి ప్రజలు





**భద్రాచలం, సూర్య(మేజర్‌న్యూస్)–** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానల ప్రభావంతో అతలాకుతలం అవుతున్న ఏజెన్సీ భద్రాద్రి ప్రజలు. నిలిచిపోయిన రాకపోకలు.. బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర అల్పపీడన ప్రభావంతోవాయుగుండంగా మారి జిల్లాలో శుక్రవారం, శనివారాల్లో ఒక మోస్తరు నుంచిభారీ వర్షాలు కురుస్తున్నాయి. మరో మూడు, నాలుగు రోజులు కూడా భారీనుంచి అతి భారీ వర్షాలు కురుస్తుయాని వాతవారణ శాఖ హెచ్చరించడంతో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ రెడ్ అలెర్ట్ గా ప్రకటించారు. ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ప్రభుత్వ యంత్రాంగాన్ని కూడ అప్రమత్తం చేశారు. మూడు రోజులుగా ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాలకు జిల్లా తడిసి ముద్దయింది. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల వల్ల చెరువులు, వాగులు, వంకలుపొంగి ప్రవహిస్తున్నాయి. ఈ వర్షం వల్ల ప్రజా జీవనానికి ఎలాంటి ఆటంకంకలగలేదు. ప్రధానంగా సాగులో ఉన్న వత్తి, వరి, మొక్కజొన్న, మిరప.తదితర పంటలకు ఇప్పటి వరకు ఎలాంటి నష్టం వాటిల్లలేదు. మరికొన్నిరోజులు ఇలాగే కొనసాగితే పంట పొలాల్లో నీరు నిండి వంటలు దెబ్బతినేప్రభావం ఉందని రైతులు ఆందోళన చెందుతున్నారు. పెసర కాయలు ఎండిపూత దశలో ఉన్నాయి. ఈ వర్షం ఇలాగే కొనసాగితే పంట నష్టం జరిగేప్రమాదం ఉందని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆదివారం భద్రాచల పట్టణంలో ఎడతెరపిలేకుండా కురుస్తున్న వర్షాల వల్ల రామాలయంప్రాతం టెంపుల్ ఏరియా చప్పిడి దిగువ, ఏఎంసీ కాలనీ కాలనీ ఎస్ ఆర్ కాలనీ లోతట్టు ప్రాంతాలలో వర్షపు నీరు చేరి జలదిగ్బంధ మయ్యాయి. ఎడతెరిపి లేని భారీ వర్షాలు కురుస్తుండడంతో భద్రాద్రి ఏజెన్సీ ప్రాంతంలో పలు లోతట్టు ప్రాంతాలు వరద నీరు చేరి దుమ్మగూడెం సీతమ్మ నారా బట్టలు ప్రాంతం వార్త నీటితో మునిగిపోయింది. గంగోలు వద్ద రోడ్డుపై వర్షపు నీరు చేరడంతో భద్రాచలం నుండి ప్రాంతానికి వాహనాలు రాకపోకలు నిలిచిపోయాయి. ప్రయాణికులు రాకపోకల నిలిచిపోయాయి.

# భారీ వర్షాలతో అతలాకుతలం

- పొంగి పొర్లుతున్న వాగులు వంకలు
- పిల్ల కాలువలను తలపిస్తున్న రోడ్లు
- ఇబ్బందులు పడుతున్న ప్రజలు
- కొట్టుకుపోయిన పెదవాగు రింగ్‌బండ



**అశ్వారావుపేట సూర్య, మేజర్‌న్యూస్)** –బంగాళ ఖాతంలో ఏర్పడిన అల్పపీడన ప్రభావంతో అశ్వారావుపేట మండల వ్యాప్తంగా గత రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. దీంతో లోతట్టుప్రాంతాలు జలమయం కాగా వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి. కిన్నెరసాని జలాశయానికి జలకళ సంతరించుకుంది. ఎడతెరపి లేని వర్షాలతో చెరువుల్లోకి వరద నీరు చేరడంతో పలుచోట్ల చెరువులు అలుగులు పారుతున్నాయి. ఇంతవరకూ బాగానే ఉన్నా వర్షపు నీరు ప్రధాన రహదారులపై పారడంతో అంతర్గత రోడ్లు పిల్ల కాలువలను తలపిస్తున్నాయి. దీంతో స్థానికులు అనేక ఇబ్బందులు పడుతున్నారు. మండలంలోని పలు మారుమూల గ్రామాల్లో ఇదే పరిస్థితి నెలకొంది. పలు గ్రామాల్లో ప్రధాన వీధులలో వర్షపు నీరు పారడం, ఆ నీరు ఇంటి ఆవరణలోకి చేరడంతో స్థానికులు భయాందోళనలకు గురౌతున్నారు. వర్షపు నీటితో అంతర్గత రోడ్లు కోతకు గురౌతున్నాయి. పాల్వంచ పట్టణంలో డ్రైనేజీలు పొంగి ప్రవహిస్తుండటంతో ప్రధాన రహదారులు పలుచోట్ల చెరువులను తలపిస్తున్నాయి. దీంతో వాహన దారులు అనేక ఇబ్బందులు పడ్డారు.

### కొట్టుకుపోయిన పెద్దవాగు రింగ్‌బండ్:

మండల పరిధిలోని గుమ్మడవల్లిలో గల పెదవాగు ప్రాజెక్టు వద్ద చేపట్టిన తాత్కాలిక మరమ్మ త్తు రింగుబండ పనులు వరద దాటికి కొట్టుకుపోయాయి. జూలైలో వరద ఉధృతికి పెద వాగుకు గండి పడటంతో ప్రభుత్వం యుద్ద ప్రాతిపదికన తాత్కాలి కంగా రింగ్‌బండ్‌కు నిధులు మంజూరి చేసి మరమ్మత్తులు చేస్తున్నా రు. ఈ నేపధ్యంలో మరలా రెండు రోజులుగు కురుస్తున్న వర్షాలకు పెదవాగు ప్రాజెక్టుకు భారీగా వరద నీరు చేరుకోగా పనులు చేపడుతున్న రింగ్‌బండ్ కొట్టుకుపోవడంతో నిధులు నీళ్ళపాలైనట్లు తెలుస్తుంది.



### మండలంలో పర్యటించిన తహాశీల్దార్:

అశ్వారావుపేట మండల వ్యాప్తంగా గత రెండు రోజులుగా విస్తారంగా వర్షాలు పడుతున్నాయి. ఈ నేపథ్యంలో తహాశీల్దార్ కృష్ణప్రసాద్ మండలంలో పర్యటించారు. మండల పరిధిలోని వాగొడ్డుగూడెం గ్రామ సమీపంలో గల వాగు పొంగి రోడ్డుపై నుండి ప్రవహిస్తున్న క్రమంలో తహాశీల్దార్ కృష్ణ పరిశీలించి వాగు ప్రమాదకర స్థాయిలో వెళ్తుండగా ఎవరూ వాగు దాటకుండా ఉండేందుకు గాను వాగుకు ఇరువైపులా బారికేడ్‌లను ఏర్పాటు చేశారు. వాహన దారులు, ప్రజలు ఎవరూ ఇటువైపుగా వెళ్ళవద్దని ఇటు వెళ్ళవలసిన వారు ఊట్లపల్లి మీదుగా వెళ్ళాల్సిందిగా సూచించారు.

# యూజీ పీజీ అడ్మిషన్ల గడువు పెంపు

## డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిన్నప్ప య్య



ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ యు జి పీజీ అడ్మిషన్ డేట్ లను సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగించినట్లు ఇల్లందు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ చిన్నప్పయ్య తెలిపారు. బిఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ యూజీ పిజి యూనివర్సిటీ అధ్యయన కేంద్రం 137 ప్రభుత్వ డిగ్రీకళాశాల ఇల్లందు ప్రిన్సిపాల్, చిన్నప్పయ్య, కోఆర్డినేటర్ నాగేశ్వరరావు 2024 – 25 సంవత్సరానికి గాను యూజీ, పీజీ అడ్మిషన్ డేట్ లను సెప్టెంబర్ 30వ తేదీ వరకు పొడిగించినట్లు తెలియజేశారు. కావున విద్యార్థిని, విద్యార్థులు ఈ విషయాన్ని గమనించి గడువులోపు ఫస్ట్ ఇయర్ సెకండ్ ఇయర్ థర్డ్ ఇయర్ అడ్మిషన్లను పొందవలసిందిగా వారు కోరారు.

# ఏఐటియుసి మండల నూతన కమిటీ ఏర్పాటు



**అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)–** అశ్వారావుపేట మండల ఏఐటియుసి నూతన కమిటీ ఏర్పాటు కాబడింది. మండల కేంద్రం అశ్వారావుపేటలో ఇటీవల ఆగస్టు 29న జరిగిన ఏఐటియుసి మండల 18వ మహాసభలో నూతన కమిటీని జిల్లా నాయకుల ఆధ్వర్యంలో నియమించారు. ఇందులో భాగంగా ఏఐటియుసి మండల గౌరవ అధ్యక్షులుగా సయ్యద్ సలీమ్, అధ్యక్షుడిగా పఠాన్ జలాల్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా అద్దంకి సాయి విష్ణు, ప్రధాన కార్యదర్శిగా దోమ అనిల్, ఉపాధ్యక్షులుగా రాములమ్మ, వంటసాల చెన్నారావు, గంధ్రాల నాగేశ్వరావు, సహాయ కార్యదర్శిలుగా ఎస్‌కె రహమతుల్లా, బుడిపుటి సాయి, ఎండి ఆసిఫ్, ఉప్పతల వెంకటేశ్వరావు, పడాల సాయి, పురిటి చిలకారావు, కోశాధికారిగా కొనకళ్ళ శ్రీను, సభ్యులుగా నయోమి, నార్లపాటి మధు, కలపాల రమేష్‌తో పాటు ఇతర కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు.

# సింగరేణి సంస్థలో అసిస్టెంట్ ఫోర్మన్ ట్రైనీ టిఎస్ గ్రేడ్-సి పోస్ట్ ల వ్రాత పరీక్ష

## ‘113’ మంది అభ్యర్థులు హాజరు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)–** సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ఫోర్మన్ ట్రైనీ (మెకానికల్) టి,ఎస్ గ్రేడ్– సి పోస్ట్ ల ను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారం సింగరేణి మహిళా డిగ్రీ, పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఆర్‌సి పి.సామ్యూల్ సుధాకర్, జిఎం (ఈ,ఎం) విజిలెన్స్ ప్రసాద రావు ఈ పరీక్షా కేంద్రాన్ని సందర్శించి పరీక్షా విధానాన్ని పరిశీలించారు. 10ఖాళీలకు గాను అర్హులయిన 126 అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, 113 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. ఈ పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు. ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ ,సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని జిఎం(పర్సనల్) వెల్ఫేర్, ఆర్‌సి శ్రీ పి.సామ్యూల్ సుధాకర్ తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ ఆర్ సి పి.సామ్యూల్ సుధాకర్, జిఎం విజిలెన్స్ (ఈ, ఎం) కే.ప్రసాద రావు, డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాల రావు, విజిలెన్స్ ఆఫీసర్ షాకీర్ మొహినుద్దీన్, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ జాకీర్ హుస్సేన్, పర్సనల్ మేనేజర్ కే.ప్రకాశ రావు, డివై.పిఎం లు డి.నాగేశ్వర రావు, కే.సంతోష్ కుమార్, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చింతా శారద, ఇతర అధికారులు, సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్సీ దిలీప్ కుమార్‌ను కలిసిన కాంగ్రెస్ నాయకులు

## దిలీప్ కుమార్ ను శాలువాతో సత్కరించిన దొండపాటి,వేల్పుల



**జూలూరుపాడు,సూర్య (మేజర్ న్యూస్)–** మాజీ ఎమ్మెల్సీ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమకారుడు కపిలవాయి దిలీప్ కుమార్ ను కాంగ్రెస్ పార్టీ నాయకులు దొండపాటి వాసు, తెలంగాణ ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు శాలువాతో సత్కరించి పుష్పగుచ్ఛాన్నిచ్చి సన్మానించారు. హైదరాబాదులోని నిజాం కాలేజీలో భారతీయ విద్య భవన్ వేదికగా మాజీ ఎమ్మెల్సీ కపిలవాయి దిలీప్ కుమార్ రచించిన హిస్టరీ ఆఫ్ తెలంగాణ స్ట్రగుల్స్ పుస్తకావిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు. అనంతరం జరిగిన సన్మాన కార్యక్రమంలో దిలీప్ కుమార్ ను కలిసి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఉద్యమ సమయంలో నాటి స్మృతులను స్మరించుకున్నారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు వేల్పుల నరసింహారావు, దొండపాటి శ్రీనివాసు (వాసు), మిర్యాల కిరణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షాలు విష జ్వరాల బారి నుండి ప్రజలను కాపాడాలి

### గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించాలి

### సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య



**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)-** ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వానలు వలన నష్టపోయిన ప్రజలను విష జ్వరాలతో బాధపడుతున్న ప్రజలను ప్రభుత్వం అన్ని విధాల కాపాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య కోరారు. స్థానిక మంచిగంటి భవన్లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాల వలన చాలా ప్రాంతాలు నీట మునిగిపోయి లోతట్టు ప్రాంత ప్రజలు సర్వం కోల్పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించి ఇల్లు కోల్పోయిన ప్రజలకు వరదల్లో చిక్కుకున్న ప్రజలకు పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేసి వారికి రక్షణ కల్పించాలని కోరారు. అలాగే ఈ భారీ వర్షాల వలన రైతులు కూడా తీవ్రంగా నష్టపోతున్నారని వేసిన పంట నేలపాలైపోయిందని ప్రభుత్వం పంట నష్టం అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. చాలా గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయని దీని వలన ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసి వారికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన సూచించారు. చాలా ప్రాంతాల్లో రోడ్లు వాగులు బ్రిడ్జిలు నాశనం అయిపోయాయని వర్షాలు తగ్గిన తర్వాత వాటిని మరమత్తు చేయించాలని ఆయన కోరారు. అలాగే మరోవైపు జిల్లాలో విష జ్వరాలు ప్రజలను తీవ్రంగా వేధిస్తున్నాయని చికెన్ గున్యా డెంగ్యూ లాంటి జ్వరాలు బారిన పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాలల్లో వీటికి సంబంధించిన వైద్య సదుపాయం సక్రమంగా అందడం లేదని ప్రభుత్వం స్పందించి ప్రాథమిక వైద్య కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించి ల్యాబ్ సౌకర్యాలు కల్పించి ప్రధానంగా వస్తున్నటువంటి చికెన్ గున్యా, డెంగ్యూ లాంటి జ్వరాలు నుంచి ప్రజలను కాపాడడానికి అవసరమైన వైద్య సహాయం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. మారుమూల గ్రామాల్లో ఉన్న ప్రజలు ప్రస్తుత వర్షాభావం రీత్యా మండల కేంద్రాలకు వచ్చి వైద్య సదుపాయం అందుకోలేని పరిస్థితి ఉంది కాబట్టి వైద్య సదుపాయం అందుబాటులో లేని గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించి ప్రజల ఆరోగ్యాన్ని కాపాడాలని ఆయన కోరారు. జిల్లా కేంద్ర హాస్పిటల్ లో మౌలిక సదుపాయాలు లేక ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులు లేదా ఖమ్మం వరంగల్ లాంటి సుధీర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఈ విషజ్వరాలు నుండి ప్రజలను కాపాడాలంటే వివిధ ప్రాంతాల నుండి జిల్లా కేంద్రానికి వస్తున్న ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయం అందించాలని అందుకు జిల్లా కేంద్రంలో ఉన్న ఆసుపత్రిని అభివృద్ధి చేసి అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని ప్రత్యేకించి ప్లేట్లెట్ మిషిన్ ల్యాబ్ సౌకర్యాలు డాక్టర్లను అందుబాటులో ఉంచాలని ఆయన కోరారు.ఆపదలో ఉన్న ప్రజలకు పార్టీ కార్యకర్తలు అందుబాటులో ఉంటూ చురుకుగా సేవా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. భారీ వర్షాలతో నష్టపోయిన ప్రజలకు అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో పార్టీ కార్యకర్తలు పార్టీ శ్రేణులు ముందుండాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మచ్చ వెంకటేశ్వర్లు, ఏజే రమేష్, కె బ్రహ్మాచారి, లిక్కి బాలరాజు, జిల్లా కమిటీ సభ్యులు రేపాకుల శ్రీనివాస్, భూక్య రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు భయాందోళనలో జనాలు





### నీట మునిగిన పంట చేలు..,దిక్కుతోచని స్థితిలో రైతులు

### గ్రామాలలో తెగిపోయిన కల్వర్టులు రాకపోకలకు ఇబ్బందులు

### ఉప్పొంగుతున్న వాగులు మునిగిపోయిన వంతెనలు



**ఆళ్ళపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – గత రెండు రోజులుగా కురుస్తున్న ఎడతెరిపిలేని భారీ వర్షాలకు మండల వ్యాప్తంగా ఉన్న వాగులు వంకలు చెరువులు నిండుకుండను తలపిస్తున్నాయి. జిల్లా కేంద్రం నుంచి ఆళ్లపల్లి వచ్చే మార్గంలో కిన్నెరసాని నది, మార్చల వాగు, అనిశెట్టిపల్లి సమీపంలో ఉన్న పుణ్యపువాగు ఉదృతంగా ప్రవహిస్తున్నాయి. వంతెనల పైనుండి సుమారు మూడు అడుగుల ఎత్తులో నీరు ప్రవహిస్తుండడంతో రాకపోకలు పూర్తిగా స్తంభించాయి. మండల వ్యాప్తంగా ఉన్న అనేక చెరువులు కుంటలు పూర్తిగా నిండి వరద ప్రవాహం ఇళ్లలోకి చేరి ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు. భారీ భారీ వరద ప్రవాహాలకు కొన్ని గ్రామాలకు వెళ్లి మార్గాలలో కలవర్టులు పూర్తిగా తెగిపోయాయి. లోతట్టు ప్రాంత ప్రజలు గృహాలకు పరిమితమయ్యారు. వరద ప్రవాహంతో పంట తేలుపూర్తిగా మునిగిపోయి రైతులకు తీవ్ర నష్టాన్ని మిగిల్చాయి.

# నేడు జరగనున్న పవన్ కళ్యాణ్ పుట్టినరోజు వేడుకలకు అభిమానులు తరలిరావాలి..



### అధ్యక్షుడు.. రహీం..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** – నేడు మండల కేంద్రంలో జరగనున్న ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ జన్మదిన వేడుకలకు మండలంలో ఉన్న పవన్ కళ్యాణ్ అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని జనసేన పార్టీ మండల అధ్యక్షుడు షేక్ రహీం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని మల్కారం రోడ్ లో ఉన్న జనసేన దిమ్మె వద్ద ఉదయం జన్మదిన వేడుకలు జరుగుతాయని అనంతరం పవన్ కళ్యాణ్ చిత్రపటంతో మండల కేంద్రంలో భారీ ఊరేగింపు నిర్వహించబడుతుందని తెలిపారు. ఈ క్రమంలోనే రాజకీయాలకతీతంగా అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# బైక్ అదుపుతప్పి ఒకరికి తీవ్రగాయాలు



**ఆళ్ళపల్లి సూర్య (మేజర్ న్యూస్) :** ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఒకరు తీవ్రగాయాలపాలైన ఘటన ఆధివారం మండల కేంద్రంలోని తిర్లాపురం సమీపంలో ఆదివారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఆళ్లపల్లి శివారు లో ఒక వ్యక్తి బైక్ పై నుండి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడని పోలీస్ 100 ఫోన్ వచ్చిందని వెంటనే 108 ద్వారా స్థానిక ప్రాథమిక వైద్యశాలకు తరలించి ప్రధమ చికిత్సనందించగా పరిస్తితి విశమంగా ఉండటంతో మెరుగైన వైద్యం కోసం కొత్తగూడెం తరలించడం జరిగిందన్నారు. బండి నెంబర్ ఆధారంగా తీసుకొని క్షతగాత్రుడు పేరు తాటి వసంతరావు గ్రామం పేరు రాయపాడుగా గుర్తించడం జరిగిందన్నారు కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్టు స్థానిక ఎస్సై రతీష్ తెలిపారు.

# భారీ వర్షంతో జనజీవనం అస్తవస్యం

### వరద ప్రవాహంతో పొంగి పొర్లుతున్న వాగులు వంతెనలు

### గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం

### వరద ప్రవాహాన్ని పరిశీలించి ప్రజలను అప్రమత్తం చేసిన అధికారులు







**జూలూరుపాడు, సూర్య (మేజర్న్యూస్)-** గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షంతో మండలంలో జనజీవనం స్తంభించిపోయింది. ఆదివారం తెల్లవారుజామున కురిసిన వర్షానికి మండలంలోని పలు వాగులు వంతెనలు వరద ప్రవాహంతో పొంగిపొర్లుతు న్నాయి. పలు గ్రామాల మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. మండల అధికారులు వరద ప్రవాహాన్ని పరిశీలించి ప్రజలను అప్రమత్తం చేశారు. మండల పరిధిలోని నరసాపురం, బేతాలపాడు గ్రామాల మధ్య పెద్దవాగు ఉధృతంగా ప్రవహిస్తుంది.సూరారం గ్రామ రాళ్లవాగు వరద ప్రవాహం గ్రామంలోకి వచ్చింది. అన్నారుపాడు, గుళ్లరేవు గ్రామాల మధ్య పెద్దవాగు, అలుగువాగు తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి ప్రమాదకర స్థాయిలో వంతెనలపై నుంచి ప్రవహిస్తున్నాయి. కాకర్ల, అనంతరం గ్రామాల మధ్య ఎర్రవాగు, అదేవిధంగా మాచినేనిపేట, వాగొడ్డుతండా గ్రామాలకు ఆనుకుని ఉన్న వాగు తీవ్రంగా ప్రవహిస్తుంది. దీంతో అప్రవత్తమైన మండల పరిషత్ కార్యాలయ ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి,జూలూరుపాడు ఎస్సై బానోత్ రాణా ప్రతాప్, ఎంపీఓ తులసీరామ్,హెడ్ కానిస్టేబుల్ దయానంద ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంతెనలను పరిశీలించారు. వరద ప్రవాహానికి ఎలాంటి ప్రమాదాలు జరగకుండా ముందస్తు చర్యగా వాగులు, వంతెనల వద్ద పంచాయితీ ట్రాక్టర్లను అడ్డుగా ఉంచి రాకపోకలను నిలిపివేశారు. భారీ వర్షాలు కురుస్తున్నందున ప్రజలు ఉదృతంగా ప్రవహిస్తున్న వాగులు వంతలను దాటే ప్రయత్నం చేయవద్దని హెచ్చరించారు. వరద ప్రవాహ లోతు అంచనా వేయక మునిగి పోవడం, వరద ధాటికి కొట్టుకుపోవడం వంటివి జరిగి ప్రాణ నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని పేర్కొన్నారు. భారీ వర్షాలకు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విద్యుత్ స్తంభాలు, విద్యుత్ వైర్లు, మోటార్లను తాకే ప్రయత్నం చేయవద్దని సూచించారు. భారీగా వర్షం కురిసే సమయంలో బయటకు రావద్దని, అత్యవసర పరిస్థితుల్లో 100 కు డయల్ చేసి సమాచారం ఇవ్వాలని పేర్కొన్నారు. మండల అధికారుల వెంట పోలీస్ సిబ్బంది, ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

# మేతకు వెళ్లి వాగులో ఆవులు మృతి



**టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్)-** మండలపరిధిలోని చింతోని చెలక గ్రామపంచాయతీపరిధిగల నాగారం వాగులోమేతకు వెళ్లివాగులో కొట్టుకుపోయిన రెండు ఆవులుమృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది. మండలంలో ఎడతెరిపిలేని వర్షంతో వాగులు రావడంతో చింతోని చిలక గ్రామానికి చెందినజోగ పుల్లయ్య కు చెందిన ఆవులు ఉదయం మేతకు వెళ్లడంతో గ్రామ సమీపంలో ఉన్న నాగారం వాగులో కొట్టుకొని పోయి మృతి చెందాయి . ప్రభుత్వం స్పందించి తమకు నష్టపరిహారం చెల్లించాలని బాధితుడు విజ్ఞప్తి చేశారు.